# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 14-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:118 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఉద్రిక్తతల కోసం కాదు...

పాకిస్థాన్ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని ఆ దేశ ప్రధాని షహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసమే అణు సామర్థ్యాన్ని పెంచుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన ఇస్లామాబాద్ లో విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ తో ఇటీవలి ఉద్రిక్తతలు అణు ఘర్షణలకు దారితీయొచ్చనే ఆందోళనలను షరీఫ్ తోసిపుచ్చారు.

### 'కోట' కూలిపోయింది

ఈ ఉదయం కన్నుమూసిన ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావుకు పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. నాలుగు దశాబ్దాలపాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బోనాల పండుగ తెలంగాణ
# సంస్కృతికి ప్రతీక

- ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన రేవంత్ రెడ్డి
- ఇతర మంత్రులు కూడా ఈ వేడుకలో పాల్గొన్న వైనం
- ప్రత్యేక పూజలు చేసిన సీఎం, మంత్రులు
- భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై13,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి లష్కర్ బోనాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పలువురు కేబినెట్ సహచరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తాను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

# తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి...

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కవిత సంబరాలు
- కవితకేంటి సంబంధం అంటూ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు
- డీజీపీకి, శాసనమండలి చైర్మన్ కు కవిత ఫిర్యాదు



హైదరాబాద్,జూలై13,(నిజం చెపుతాం) తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ డీజీపీకి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఆమె వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని, అతడిని అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

వివరాల్లోకి వెళితే..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ఎమ్మెల్సీ కవిత హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. దీనిపై తీన్మార్ మల్లన్న స్పందిస్తూ, బీసీ రిజర్వేషన్లకు, కవితకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆమెపై కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. బీసీలతో ఆమెకు కంచం పొత్తు ఉందా, మంచం పొత్తు ఉందా అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం చెలరేగింది.

# స్పేస్ పాలసీ ప్రకటించిన ఏపీ ప్రభుత్వం..

అమరావతి,జూలై13,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఐదేళ్ల కాలానికి వర్తించే కొత్త అంతరిక్ష విధానాన్ని (స్పేస్ పాలసీ) ప్రకటించింది. ఈ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర స్పేస్ సిటీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ స్పేస్ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడం వంటి లక్ష్యాలను ప్రభుత్వం పెట్టుకుంది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను ఈ ప్రాజెక్టులలో భాగస్వామ్యులుగా చేసుకోవాలని సూచించింది. స్పేస్ సిటీ కార్పొరేషన్ అంతరిక్ష ప్రాజెక్టుల అమలుకు సహాయం చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## వైద్య రంగానికి బ్రాండ్ గా
# కాంగ్రెస్ ప్రభుత్వం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



హైదరాబాద్,జూలై13, వైద్య రంగానికి బ్రాండ్ గా కాంగ్రెస్ ప్రభుత్వం మారనుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఆదివారం పట్టణంలో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పీఎస్ఆర్ ప్రత్యేక కృషితో లక్షెట్టిపేటలో పీహెచ్సీని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించుకున్నామని పేర్కొన్నారు. ఇందులో గైనిక్, ఎన్సీడీ తదితర సేవలన్ని అందుబాటులో ఉంటాయని, ఇందుకు అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బందిని సమకూర్చామన్నారు. వైద్యానికి బ్రాండ్ గా ప్రభుత్వం మారుతుందన్నారు

## అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలెట్లను
# బాధ్యులనుచేయడం తగదు

- జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- ప్రాథమిక నివేదిక సమర్పించిన ఏఏఐబీ
- పైలట్లదే తప్పు అనేలా కొన్ని వార్తలు
- - ఖండించిన భారత పైలట్ల సంఘం



అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై భారత పైలట్ల సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనలో పైలట్లదే తప్పు అనే విధంగా వచ్చిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఎల్పీఏ) తప్పుబట్టింది. ఈ నివేదికలో పైలట్ తప్పిదం వల్లే ప్రమాదం జరిగిందని సూచించడం పట్ల సంఘం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించగా, ఒక్కరు మాత్రమే బయటపడ్డారు. జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ గాట్విక్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ 171, టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే కుప్పకూలింది. భారత విమాన ప్రమాద దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, టేకాఫ్ సమయంలో ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిపివేయబడిందని గుర్తించారు. ఆ సమయంలో ఒక పైలట్ మరొకరిని "ఎందుకు ఇంధనాన్ని కట్ చేశావు?" అని ప్రశ్నించగా, నేను ఆఫ్ చేయలేదని మరో పైలట్ జవాబిచ్చినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో రికార్డైందని నివేదిక తెలిపింది.

## తుంగభద్ర నది నుంచి ముగ్గురు విద్యార్థుల
# మృతదేహాలు వెలికితీత

- కర్ణాటక నుంచి మంత్రాలయం వచ్చిన భక్తులు
- తుంగభద్ర నది వద్ద ఫొటోలు తీసుకుంటూ ప్రవాహంలో చిక్కుకున్న వైనం
- మృతులు కర్ణాటకకు చెందిన డిగ్రీ విద్యార్థులు



ఏపీలో తుంగభద్ర నదిలో మునిగి మరణించిన ముగ్గురు భక్తుల మృతదేహాలను వెలికితీశారు. మృతులు కర్ణాటకకు చెందిన సచిన్ (20), ప్రమోద్ (20), అజిత్ (19)గా గుర్తించారు. వీరు శనివారం నాడు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలోని మంత్రాలయం పుణ్యక్షేత్రం వద్ద తుంగభద్ర నదిలో స్నానం చేస్తూ, ఫోటోలు తీస్తూ మునిగిపోయారు. సచిన్ ప్రమాదవశాత్తు జారిపడగా, అతన్ని కాపాడటానికి ప్రయత్నించి ప్రమోద్, అజిత్ కూడా మునిగిపోయారు. వారి స్నేహితుడు రఘునాథ్‌ను స్థానికులు రక్షించారు. తుంగభద్ర డ్యామ్ నుంచి భారీగా నీరు వస్తున్నప్పటికీ, హెచ్చరికలను విస్మరించి యువకులు నదిలోకి దిగి ప్రమాదానికి గురయ్యారు. కర్ణాటక నుంచి ఏడుగురు భక్తుల బృందం శుక్రవారం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం మంత్రాలయానికి చేరుకుంది. వారు హోటల్ నుంచి బయలుదేరి నది ఒడ్డుకు వెళ్లారు. బలమైన నీటి ప్రవాహంలో చిక్కుకుని వారిలో ముగ్గురు భక్తులను కొట్టుకుపోయారు. వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించినా, భారీ వర్షం కారణంగా ఆటంకం ఏర్పడింది. ఆదివారం ఉదయం గాలింపు చర్యలు తిరిగి ప్రారంభం కాగా, వారి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# కోట శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపిన కేటీఆర్



హైదరాబాద్,జూలై13,(నిజం చెపుతాం) ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. తెలుగు సినిమాపై చెరగని ముద్ర వేసిన అసాధారణ నటుడిగా కోట శ్రీనివాశరావును కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ప్రతినాయకుడి పాత్రల నుండి హాస్యం వరకు భావోద్వేగ లోతు వరకు ఆయన పాత్రలు ఉన్నాయి, అవి ఇప్పటికీ సాటిలేనివి. నాలుగు దశాబ్దాలుగా 750 కి పైగా చిత్రాలలో ఆయన చేసిన కృషి తెలుగు సినిమాకి గొప్పది" అని ఆయన అన్నారు. ఆయన పద్మశ్రీ, తొమ్మిది నంది అవార్డులు మరియు అనేక ఇతర అవార్డులను గెలుచుకోవడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాలను కూడా గెలుచుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ తూర్పు నుండి ఎమ్మెల్యేగా పనిచేసిన కోట శ్రీనివాసరావు ప్రజా ప్రతినిధి పాత్రను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు.

## అల్లుడ్ని దారుణంగా హత్య
# చేయించిన మామ

- ఒక పక్క అత్త, మరో పక్క మరదలితో వివాహేతర సంబంధం పెట్టుకున్న విశ్వనాథ్
- అత్త పేరుతో ఉన్న ఆస్తి కూడా అల్లుడు విశ్వనాథ్ విక్రయించిన వైనం వెలుగులోకి



శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బలో జరిగిన వ్యక్తి దారుణ హత్యకు సంబంధించి పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. సొంత అల్లుడినే మామ సుపారీ ఇచ్చి హత్య చేయించినట్లు తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తనకల్లు మండలం ఎర్రగుంటపల్లికి చెందిన బుగుడే విశ్వనాథ్‌కు 20 ఏళ్ల క్రితం ఓడిచెరువు మండలం గాజుకుంటపల్లికి చెందిన బెట్టకుండ వెంకట రమణ అలియాస్ రమణ పెద్ద కుమార్తె శ్యామలతో వివాహం జరిగింది. మొదట్లో వీరి సంసారం బాగానే సాగింది. కానీ ఆ తర్వాత విశ్వనాథ్ అటు భార్య చెల్లెలితో, అత్తతోనూ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ క్రమంలో అత్త పేరిట ఉన్న ఓడిచెరువు మండలం గాజుకుంటపల్లిలో ఉన్న విలువైన భూములను విశ్వనాథ్ ఎవరికీ తెలియకుండా అమ్ముకున్నాడు. తన కుమారుడికి దక్కాల్సిన ఆస్తిని అల్లుడు విశ్వనాథ్ అమ్ముకోవడంతో పాటు తన కుటుంబంలో, తన చిన్న కుమార్తె కుటుంబంలో అలజడి రేపుతున్నాడని రమణ కోపం పెంచుకున్నాడు. అల్లుడిని ఎలాగైనా అంతమొందించాలని రమణ నిర్ణయించుకున్నాడు.

# వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డప్పులు పంపిణీ

**- వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి**



మోటకొండూరు: జూలై 13(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ప్రజా సేవకుడు,పేదల పెన్నిధి,మోటకొండూరు మండల అభివృద్ధి ప్రధాత,వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డప్పులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మనబోలు గ్రామ అంబేద్కర్ ఆది జంభావ సంఘం నాయకులు,సభ్యులకు వారి చేతుల మీదుగా డప్పుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఆది జంభావ సంఘ నాయకులు ప్రముఖులు,పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవరం రవీందర్ రావు గెల్వల్ రావు పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





డిండి జులై 13, నిజంచెపుతాం : డిండి మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన మాధవరం రవీందర్ రావు,మాధవరం గెల్వల్ రావు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని నేడు హైద్రాబాద్ లోని వారి నివాసాలకు వెళ్ళి మాధవరం రవీందర్ రావు,గెల్వల్ రావు ఇద్దరినీ పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రమేష్, భరత్ కుమార్, చీమర్ల నాగేష్, దొంతినేని నాగేశ్వర్ రావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు కాళికా మాత బోనాల పండుగ



స్వయంభు కాళికా మాత బోనాల పండుగనకిరేకల్ జులై 13( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలోని సంతోష్ నగర్ లో స్వయంభుగా వెలసిన శ్రీ కాళికా మాత అమ్మవారి 13వ వార్షికోత్సవ ఉత్సవాలు 11,12 వ తారీకు నుండి జరుగుతుండగా ఆదివారం 13వ తారీకు న బోనాల ఉత్సవం సందర్భంగా మొదటి బోనం యూత్ కాంగ్రెస్ నాయకులు పోరెండ్ల శివ ఇంటి నుండి వెళ్తుండగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ పోతుల సునీత రవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి సహాయం అందజేసిన రామచంద్రయ్య



తుర్కపల్లి, జూలై 13(నిజం చెపుతాం) : మండల లోని ఇంద్రానగర్ గ్రామానికి చెందిన బాగుపేట శంకరయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించాగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటూ బక్క రామచంద్రయ్య వారికి 50 కేజీల బియ్యం ని సహాయం గా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం ఆలేరు మండల కన్వీనర్ గా ఎన్నికైన గంగదారి సుధీర్...





ఆలేరు జూలై 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (రిజిస్ట్రేషన్ నెం. 87/2018 %-% ప్రభుత్వం గుర్తించిన సంఘం) ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరగింది.ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా,అతిథులుగా కో-కన్వీనర్ ఓరుగంటి గోపాల్,సభ్యులు గుమ్మడి రమేష్,జివికపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో గంగదారి సుధీర్ కుమార్ను ఆలేరు మండల కన్వీనర్గా,కొరుటూరు ఉపేందర్ కో-కన్వీనర్గా,జివికపల్లి సత్యనారాయణను కో-కన్వీనర్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే మండల కమిటీ సభ్యులుగా కందికొండ సాగర్,కొరుటూరు శ్రీనివాస్,విజ్జగిరి లక్ష్మీనారాయణ,శనిగారం రవీందర్,తేరాల రమేష్,గంగదారి మహేందర్,గంగదారి రాజు,గంగదారి పరమేష్,గంగదారి శ్రావణ్ కుమార్,గంగదారి సాగర్,గంగదారి సాయి కిరణ్,శనిగారం సత్యనారాయణ,పారెల్లి ఆంజనేయులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి సంఘ అభివృద్ధికి ఈ కొత్త నాయకత్వ బృందం కృషి చేస్తుంది.యువతను ప్రోత్సహించడమే మా లక్ష్యం అన్నారు.మండల కన్వీనర్గా ఎన్నికైన గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలని సంఘ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి కులస్థులు,సంఘ కార్యకర్తలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఎంపిక



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూలై 13: తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఆదివారం భూపాలపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా అనుసనూరు రాజా వీరు, ఉపాధ్యక్షుడిగా చిట్యాల.శశి కుమార్, జాలిగాపు.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మూషిక రమేష్, సహాయ కార్యదర్శిలుగా యుగేందర్, రమేష్, కోశాధికారిగా అంకం.సదానందం, సహాయ కోశాధికారి తిరుపతి లను ఎన్నుకున్నారు. అదేవిదంగా గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ ముత్తిలిక్, రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దోమల శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బీ.జే.పీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును కలిసిన చందుపట్ల వెంకటేశ్వర రావు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 13(నిజం చెపుతాం) బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక కోసం గత సంవత్సరం నుండి ఎంపిక ప్రక్రియలో బీసీ అభ్యర్థుల నినాదంతో ఆశావావులు తెరపైకి రావడంతో రాష్ట్ర అధ్యక్షులు ఎన్నిక ఉత్కంఠగా మారింది. ఇటీవల కేంద్ర అధిష్టానం రాష్ట్ర అధిష్టానాలు రాష్ట్ర అధ్యక్షునిగా సింగిల్ నామినేషన్ దాఖలు చేయడంతో ఇటీవల తెరదించింది. విద్యార్థి దశ నుండే ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా, సంఘ్ పరివార్ లో ఎంతో క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన నిరంతరం ప్రజాసేవకే అంకితమైన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్,ఉన్నత న్యాయస్థానంలో సీనియర్ న్యాయవాది,అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడు,మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామ చంద్రరావును తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ క్యాడర్ లో ప్రజలలో హర్షం వెలుబుచ్చారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావును హైదరాబాదులోని వారి స్వగృహంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారును స్వాగతిస్తున్నారని, రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదేవిధంగా ఉప ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు నాయకత్వంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో ఏ ఎన్నికైన జరిగిన బిజెపి అభ్యర్థుల గెలుపు తధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కుమ్మరి వాడలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**- భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించిన కుమ్మరి సంఘం నాయకులు**

**- మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 13(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని కుమ్మరి వాడలో బోనాల పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి ఆధ్వర్యంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. పైళ్ల శేఖర్ రెడ్డి కుమ్మరి వాడలో పోచమ్మ తల్లి ఆలయానికి విచ్చేసి పూజారులతో ప్రత్యేక పూజలు చేసుకుని పోచమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ అంతా మంచి జరగాలని ఈ బోనాల పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.వి.కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్,నాయకులు తాడేం రాజశేఖర్,కాలరు లక్ష్మణ్,ర్యాకల శ్రీనివాస్,అశోక్,సుభాష్, సురేష్ యాదవ్,నితీష్, సూరజ్,యాస సంతోష్, ఇండ్ల శ్రీను,సైదులు, శివకుమార్,విక్రమ్, కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య,చంద్రయ్య, బాలసతయ్య,సత్యనారాయణ,తడూరి అంజయ్య,బాలశంకర్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.వా

# సీనియర్ నాయకుడు బోనగిరి యాకయ్య పరామర్శకు చల్ల నారాయణరెడ్డి



కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 13(నిజం న్యూస్) పోగుళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు, పిఎసిఎస్ డైరెక్టర్ బోనగిరి యాకయ్య ఇటీవల గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ "కార్డియో తోరసిక్ సర్జరీ" చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స రాజీవ్ రహదారి పక్కన ఉన్న లక్ష్మక్కపల్లి వద్ద ఉన్న ఆర్.వి.యం. హాస్పిటల్ (డా. రాజబోయిన యాకయ్య) లో విజయవంతంగా పూర్తయింది.ప్రస్తుతం యాకయ్య గారు తన స్వగ్రామమైన పోగుళ్లపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి గారు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుంటుక వెంకన్న గారు, గ్రామ కమిటీ నాయకులు కలిసి యాకయ్య గారిని పరామర్శించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని, ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కామ్రేడ్ యాదగిరి యుగంధర్ గారి స్మరణలో పూలమాలలతో నివాళులు



కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 13(నిజం న్యూస్)కొత్తగూడ మండల అయ్యప్ప స్వామి భక్తుల సేవాసమితి సభ్యులు ప్రముఖ నాయకుడు కామ్రేడ్ యాదగిరి యుగంధర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యాదగిరి గారి కుటుంబ సభ్యులు ు కుమారులు యాదగిరి మురళి, యాదగిరి కిరణ్, సోదరుడు యాదగిరి గోవర్ధన్ గురు స్వామి ు ను పరామర్శించి వారి కుటుంబానికి సంఘీభావం తెలియజేశారు. సేవాసమితి సభ్యులు మానసిక ధైర్యాన్ని కల్పిస్తూ, వారి సేవలకు గౌరవాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.

# మండల కేంద్రంలో హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 13,(నిజం చెపుతాం) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం మండలంలోని కొన్ని సంక్షేమ హాస్టల్లో మండల నాయకత్వంలో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూ అకాడమీ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యార్థులకు హాస్టల్లో బాత్రూములు సరైన వాడుకోవడానికి లేకపోవడం ట్యాబులు, పడుకునే గదిలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, రూములకు తలుపులు, కాంపౌండ్ వాల్, సోలార్ వాటర్, లేవు మిస్ చార్జీలు విడుదల కాక భోజనము కూడా విద్యార్థులకు సరిపోని అందకపోవడం అది కూడా బాగా లేకపోవడం వారు హాస్టల్లో సంఖ్యకు తగిన వంట మనుషులు, రాత్రి సమయంలో వాచ్మెన్ ,లేరు అని ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా ఒకాను ఒక సందర్భంగా వార్డులు కూడా ఉండకపోవడం పడుకోవడానికి పరుపులు ,లేనటువంటి పరిస్థితి నెలకొంది విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోతే గజ్జి ,తామర ,విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని వారు అన్నారు దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి స్పందించాలని వారు హెచ్చరించారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నర్సింగరావు, ప్రవీణ్ ,బాలు ,స్వామి, తదితరులు పాల్గొన్నారు

# సత్యనారాయణపురం రామాలయంలో దొంగలు పడ్డారు

**-కేసు నమోదుచేసిన ఎస్ఐ తిరుపతి.**



బయ్యారం:జులై.13(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో శ్రీ కోదండరామ ఆలయంలో శనివారం అర్ధరాత్రి సుమారుగా 12.56 సమయంలో ఆలయంలో దొంగలు పడినట్లు గ్రామస్తులు,స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో హుండి ని,గడ్డ పలుగుతో పగుల గొట్టి దానిలో నగదును ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయగా ఆలయం పక్కనే నివాసం ఉండే స్థానికులకు, శబ్దాలు వినపడడంతో, బయటకు వచ్చి దొంగ వెంట పరిగెత్తడంతో దొంగ పారి పోయినట్లు వారు తెలిపారు.హుండిని ఆలయం కమిటీ నిర్వాహకులు పరిశీలించగా,దొంగ హుండీలో నగదు తస్కరణకు వీలు కాకపోవడంతో గడ్డ పలుగు వదిలి,పారిపోయినట్లు తెలిపారు.దీనిపై బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆలయ కమిటీ వారు ,పిర్యాదు ఇవ్వగా, ఆలయం లోని, సి.సి పుటజీ ఆధారం తో, దొంగలు ఎవరు అనేది,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విజయవంతమైన మెగా జాబ్ మేళా

**- భూక్య జంపన్నకు యువత కృతజ్ఞతలు**



ఏటూరునాగారం(ములుగు) జులై13 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందనతో విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు పొందిన పలువురు యువతీ యువకులు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీల్లోసేవలుఅందిస్తున్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం బీరెల్లి రంగాపూర్ గ్రామానికి చెందిన గర్దాస్ రేణుక మాట్లాడుతూ, “ఈ జాబ్ మేళా ద్వారా నాకు ఉద్యోగ అవకాశం లభించింది. మా జీవితాన్ని మారుస్తున్న ఈ అవకాశానికి భూక్య జంపన్నకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను” అన్నారు.అలాగే, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గ యువత, ఉద్యోగార్థుల కుటుంబ సభ్యులు జాబ్ మేళా విజయవంతం కావడంలో కీలక పాత్ర వహించిన భూక్య జంపన్నకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మార్గదర్శకంగా నిలిచిందని ములుగు ప్రజలు అభిప్రాయపడ్డారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం...



జడ్చర్ల జూలై13, (నిజం చెపుతాం)ఆదివారం స్థానిక దయానంద విద్యా మందిర్ ఉన్నత పాఠశాల జడ్చర్లలో 2007- 2008 పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వేద ఉపన్యాసాలు మరియు భజనలు నృత్య ప్రదర్శనలు చేయడం జరిగినది, యజ్ఞం నిర్వహించడం జరిగినది ఆశీర్వచనం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాధిమీ శివకుమార్ మాజీ సంగీతా సాహిత్య అకాడమీ చైర్మన్, పూర్వపు ప్రధానోపాధ్యాయులు ద్యాసమోని కృష్ణయ్య, జయప్రకాష్, శివాజీ సార్,ప్రశాంత్ సార్, రాజేందర్ సార్, రత్నమాలటీచర్, ఉష టీచర్, శారద టీచర్, రామేశ్వర్ టీచర్, పూర్వ విద్యార్థులు శివశంకర్, రామకృష్ణ, బాల నాగేందర్, పి లావణ్య, జ్యోష్ణ దేవి, సౌజన్య ,జ్యోతి మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

# రేవంత్ రెడ్డి పాలనలో..ప్రజలు విసిగి పోతున్నారు..





రామగుండం జూలై 13, (నిజం న్యూస్) మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిరైతాంగానికి సాగు నీరు అందించడం చేతకాకపోతే కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కు అప్పగిస్తే,మూడు రోజుల్లో..ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. అదివారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నివాసంలో మంత్రి మాట్లాడుతూ...అజ్ఞాని రేవంత్ రెడ్డి మూర్ఖపు పాలనలో ప్రజలువిసిగి పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కంపు మాటలతో కాలం వెళ్ల దిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు జోన్ పరిధిలో..మెడిగడ్డ, అన్నారం,సుందిళ్ల,కన్నెపల్లి బ్యారేజిలకు ఎలాంటి ఇబ్బందులు లేవని,లక్షలాది ఎకరాలకు నీళ్లందించేందుకు సిద్ధంగా.. ఉన్నాయన్నారు.ఈ విలేఖరుల సమావేశం లో..నాయకులు కౌశిక హరి,నడిపెల్లి మురలీధర్ రావు,పి.టి.స్వామి,పెంట రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి,పర్సనల్ సెక్రటరీ భాస్కర్ శర్మకి ఘన స్వాగతం పలికిన, కాంగ్రెస్ నాయకులు..



రామగుండం జులై 13, (నిజం న్యూస్) రామగుండ%శీ% శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైస్ రాజశేకర్ రెడ్డి పర్సనల్ సెక్రటరీ భాస్కర్ శర్మకి శాలువా కప్పి,స్వాగతం పలికిన రామగుండ%శీ% మున్సిపాల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,సీనియర్ నాయకుడు లింగ స్వామి,మాజీ కార్పొరేటర్ ముస్తఫా,బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,గడ్డం శ్రీనివాస్,దశరథం,చొప్పరి శ్రీనివాస్,డేవిడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# పెద్దపల్లి జిల్లా లోని ఏ ఎల్ ఓ పైన,చర్యలు చెపట్టండి..




రామగుండం జూలై 13, నిజం న్యూస్ -దళిత బహుజన లేబర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుపెద్దపల్లి జిల్లాలో.. 2019 నుండి,భవన నిర్మాణ కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ యాక్సిడెంట్ డెత్ 6,30,000,నార్మల్ డెత్ 1,30,000,పెళ్లి కానుకగా 30,000,డెలివరీ బెనిఫిట్ 3,0000 రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వడం జరుగుతుంది.కానీ పెద్దపల్లి జిల్లాలో దేవుడు వరం ఇచ్చినా కానీ,పూజారి వరం ఇవ్వని పరిస్థితి పెద్ద పెల్లి లేబర్ ఆఫీసర్ ఏ ఎల్ ఓ,హేమలత భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ రాకుండా..అడ్డు నిలుస్తున్నారు.ఎందుకంటే గత కొన్ని నెలల క్రితం హైదరాబాద్ బోర్డ్ ఆన్లైన్ చేయడం,రెన్యువల్ చేయడం నిలిపివేయడం జరిగింది.బోర్డుకు పంపించిన బెనిఫిట్స్ అన్నీ కూడా ఆన్లైన్ ఆపి వేసిన కారణంగా,మళ్లీ పెద్దపల్లి జిల్లాలో మంథని ఏ ఎల్ ఓ, గోదావరిఖని ఏ ఎల్ ఓ ఆన్లైన్ మళ్లీ చేస్తున్న సమయంలో..అవన్నీ కూడా మళ్లీ హైదరాబాద్ బోర్డుకు వివరాలు పంపించడం జరిగింది.కానీ పెద్దపల్లి లో ఉన్న ఏఎల్ఓ హేమలత భవన నిర్మాణ కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ గురించి మళ్ళీ పంపడం జరగలేదు.ఎన్నో ఆశలతో ఉన్న, భవన నిర్మాణ కార్మికులు ఎదురుచూస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ని సంబంధిత ఆఫీసర్ల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.రావలసిన బెనిఫిట్స్ కూడా ఇప్పించడం జరిగింది.ఇప్పుడు మా పెద్దపల్లి జిల్లా లేబర్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న లేబర్ ఆఫీసర్ హేమలత లేబర్ కార్డు గాని,లేబర్ లకు రావలసిన బెనిఫిట్స్ గాని రాకుండా మమ్మల్ని చాలా ఇబ్బందులకు గురిచేస్తూ.. కార్మికులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కనుక భవన నిర్మాణ కార్మికులకు న్యాయం జరగాలంటే ఏ ఎల్ ఓ గా,విధులు నిర్వహిస్తున్న హేమలతని పక్క జిల్లాకు పంపిస్తే కానీ కార్మికులకు న్యాయం జరిగే లాగా లేదు.మంథని ఏఎల్ఓ గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో కూడా,పనిచేస్తున్నప్పుడు కొంతమంది పై ఎస్సీ, ఎస్టీ,అట్రాసిటీ కేసులు పెట్టడం జరిగింది.ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు.కాబట్టి మేము ఆఫీసుకు వెళ్లడం లేదు.భవన నిర్మాణ కార్మికులకు న్యాయం జరగాలంటే..పెద్దపెల్లి ఏ ఎల్ ఓ గా,ఉన్న హేమలతని వేరే జిల్లాకు ట్రాన్స్ఫర్ చేయాలని,లేదంటే అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరాహార దీక్ష చేయడానికి కూడా,సిద్ధంగా ఉన్నాం అని,బొంకూరి కైలాసం తేలిపారు.ఈ కార్యక్రమములో.. గంగారాం,కండే కరుణాకేర్ తధితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ అధ్యక్షునిగా జలీల్ ప్రమాణ స్వీకారం.



గార్ల, జులై 13, నిజం న్యూస్: - అల్ ఇండియా పంచాయత్ పరిషత్ రాష్ట్ర విభాగం అయిన తెలంగాణ పంచాయత్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షునిగా ఇల్లందు నియోజక వర్గం, గార్ల కు చెందిన ఎం ఏ జలీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని జూలై 12న బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. దక్షిణాది రాష్ట్రాల సమన్వయ కర్త వీస్ విజయ్ వర్మ పాకలపాటి నేతృత్వంలో జరిగిన, కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి జన్ను రామచంద్రయ్య , ఆంధ్రప్రదేశ్ పంచాయత్ పరిషత్ అధ్యక్షులు ఎం చిదంబర రెడ్డి , బాలీవుడ్ నటి పూజా గంగూలీ, మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ గంగాధర్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని జలీల్, గత 50 సంవత్సరాల నుండి సమాజ శ్రేయస్సు గురించి కృషి చేసిన విషయాలపై మాట్లాడుతూ జలీల్ ను ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలోవీస్ విజయ్ వర్మ పాకలపాటి, రాబోయే సర్పంచ్ ఎన్నికలలో సమర్థులు గ్రామ సంక్షేమం కోరుకొనే విద్యాధికులు పోటీ చేసేలా కార్యాచరణ, జలీల్ చేపట్టాలని రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి జలీల్ కృషి చేయాలని తెలిపారు. చిదంబర రెడ్డి, రామ చంద్రయ్య లు కూడా పాల్గొని ప్రసంగిస్తూ జలీల్ కు పలువురు అభినందనలు తెలిపారు.

# తాటి వెంకటేశ్వర్లును ఓదార్చిన గ్రామ పుర ప్రముఖులు



గార్ల, జూలై 13, నిజం న్యూస్:- బాధిత కుటుంబానికి ఆర్థిక వస్తురూపేణ సాయం గార్ల మండలం, సీతంపేట గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన తాటి వెంకటేష్ (32) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. బాధిత కుటుంబానికి శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ భేగం, గండు శ్రీనివాస రావు, భూక్యా సర్వేష్, సంపసాల. ఉపేందర్ రావు, గండు బిక్షపతి, బండి ఉష పరామర్శించారు. సహాయం చేసే వాటిని గ్రామస్తుల సమక్షంలో అందించారు. తాటి వెంకటేష్ కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని పాల్గొన్న వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాటి దుర్గ రావు, తాటి బెనర్జీ, కొండయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం



జడ్చర్ల జులై 13, (నిజం చెపుతాం) జడ్చర్ల మాజీ మంత్రివర్యులు. డాక్టర్ లక్ష్మారెడ్డిని. వికలాంగుల హక్కుల పోరాట సమితి. జిల్లా నాయకులు. కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా. ఈ నెల. 19 తారీఖు నాడు. మహబూబ్ నగర్. లో. వికలాంగుల మహా గర్జన. భారీ బహిరంగ సభ ఉంటుంది కాబట్టి. జిల్లా నలుమూలన. వివిధ గ్రామాల నుండి. పెద్ద ఎత్తున వచ్చి. మా గర్జనను జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ యొక్క కార్యక్రమానికి. ముఖ్యఅతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత. శ్రీ మందకృష్ణ మాదిగ . విచ్చేయుచున్నారు. కావున. ఎమ్మార్పీఎస్ మరియు. వికలాంగుల హక్కుల పోరాట సమితి. ఆధ్వర్యంలో జరుగుతున్నది కాబట్టి. ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం. అని తెలియజేశారు

# నూతన హాస్పిటల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే



జడ్చర్ల జూలై 13, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏం. కృష్ణారెడ్డి హాస్పిటల్లి ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదిమీ శివకుమార్ హాస్పటల్ యజమాని డాక్టర్ ఎం కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఏర్పాటు చేసిన యాం కృష్ణారెడ్డి హాస్పిటల్ ప్రారంభోత్సవం



జడ్చర్ల జూలై 13 (నిజం చెపుతాం ) పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన యాం కృష్ణారెడ్డి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ రెడ్డి సార్ గారికి వారి తండ్రి గారైన పెద్దలు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే గారి చిత్రపటాన్ని అందిస్తున్న తల్లోజు భాస్కరాచారి చర్లపల్లి మాజీ వార్డు నెంబర్ సామాజికవేత్త సోషల్ వెల్ఫేర్ (ఎన్ ఎన్ హెచ్ ఆర్ ) ఎఫ్ నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రోజెక్టర్ సభ్యులు వారి మిత్ర బృందం ఎస్ ప్రతాప్ గౌడ్ జి వెంకటరమణ వి శ్రీనివాస్ గౌడ్ వినయ్ కుమార్ కిరణ్ కుమార్ రాఘవేందర్ గౌడ్ బాల్రాజ్ గౌడ్ స్వామి నాయుడు రమేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలసిన సీపీ



రామగుండం జూలై 13, నిజం న్యూస్ పెద్దపల్లి జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్టు క్లాసు కోర్టు ఓదెల మండల కేంద్రంలో.. ప్రారంభోత్సవానికి ఆదివారం రోజున,ఓదెలకు చేరుకున్న, జస్టిస్ కె. లక్ష్మణ్,హై కోర్ట్,తెలంగాణ, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, పెద్దపల్లిని రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని,పుష్పగుచ్ఛం అందజేశారు.

# బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై విమర్శిస్తే సహించేది లేదు..కాంగ్రెస్ నాయకులు



రామగుండం జూలై 13, (నిజం న్యూస్) స్థానిక సంస్థల్లో బీసీ సంక్షేమం కోసం 42 శాతం రిజర్వేషన్ ఆర్డినేషన్ తీసుకురావడాన్ని విమర్శిస్తే సహించేది లేదని,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్,పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్ హెచ్చరించారు.ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పుట్టమధు లు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ను,క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని,ఇప్పటికైనా విమర్శలు మానాలని, లేనిపక్షంలో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# వేలేరు మాజీ జెడ్పీటీసీ చాడ సరిత రెడ్డి మృతి పట్ల డా. తాటికొండ రాజయ్య తీవ్ర దిగ్భ్రాంతి



వేలేరు జులై 13(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం మాజీ జెడ్పీటీసీ చాడ సరిత రెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందిన విషాద వార్తను తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాడ సరిత రెడ్డి ఎంతో శ్రమించి ప్రజల మద్దతుతో నాయకురాలిగా ఎదిగారు. గ్రామీణ స్థాయిలో మహిళా నేతగా తనదైన ముద్ర వేసి, అభివృద్ధి, సేవా రంగాల్లో విశేష కృషి చేశారు. ఆమె మృతి తీరని లోటు ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ క్లిష్ట సమయంలో దేవుడు వారికి ధైర్యం సహనం ప్రసాదించి ఆమె కుటుంబానికి సరిత రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించాడు అని మాజీ ఎమ్మెల్యే డా. రాజయ్య మాట్లాడారు.

# ఎం సిపిఐ(యు) సీనియర్ నాయకుడు మొద్దు సదానంద మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**- పార్థివదేహం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర , జిల్లా నాయకత్వం**

**- ఆయన ఆశయ సాధనకు తుది శ్వాస వరకు పోరాడుతామని ప్రతిజ్ఞ**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 13(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని సంజయ్ గాంధీనగర్ కు చెందిన ఎంసిపిఐ యు డివిజన్ నాయకుడు కామ్రేడ్ మొద్దు సదానందం అకాల మరణం పట్ల ఏం సిపిఐ యు రాష్ట్ర జిల్లా నాయకత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది . .ఆది వారం రోజున ఆయన పార్థివ దేహం వద్ద పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి గారు , జిల్లా కార్యదర్శి పెద్దార పు రమేష్ గారు మృతదేహంపై ఎర్రటి వస్త్రం కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సదానందం సుదీర్ఘ కాలం ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు .పేద ప్రజల సమీకరించి భూ పోరాటాలు నడపడంలో కీలక పాత్ర పోషించారని తన వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజల కోసం పరితపించాడన్నారు . కామ్రేడ్ ఓంకార్ గారి నాయకత్వంలో నర్సంపేట ప్రాంతంలో ఉవ్వెత్తిన లేచిన ప్రజా ఉద్యమాల్లో కామ్రేడ్ సదానందం చురుగ్గా పాల్గొన్నాడన్నారు . ఆయన ఆశ సాధన కోసం తుది శ్వాస వరకు పోరాడుతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య , కన్నం వెంకన్న , వంగాళా రాగసుధ ,కొత్తకొండ రాజమౌళి ,ఎండి మా షూక్ ,కర్నే సాంబయ్య ,ఎడ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు .



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**- కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ...**



వెల్దండ (నిజం చెపుతాం )జూలై 14:వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన మాడ్గుల రంగయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు అయిన 32,000/- వేల రూపాయల చెక్కు ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశముల కృష్ణ మాట్లాడుతూ, ఆర్థిక స్థితి కారణంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం వంటిది అన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుద్దట్టి లక్ష్మారెడ్డి, నెంట శ్రీను, తిరుపతి నాయక్, కాటిక రాములు, బాలయ్య, కృష్ణయ్య, మాదవులు, విజేందర్ రెడ్డి, ప్రవీణ్ నాయక్, సుధాకర్, అనిల్, అజార్, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎం.ఎస్.కే. జైస్వాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకున్న బంకల రవీందర్...





**- మూడు రోజులు కన్స్యూమర్ లా అండ్ ప్రాక్టీస్**

**- తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిటేషన్ అండ్ ఆర్బిట్రేషన్ ఆధ్వర్యంలో**

హైదరాబాద్ జులై 13 (నిజం చెపుతాం)హైదరాబాద్ ఆంధ్ర మహిళా సభ కాలేజిలో అడ్వకేట్, కన్స్యూమర్ "లా" ప్రాక్టీస్ అనే అంశంపై మూడు రోజులు శిక్షణ తరగతులు పూర్తిచేసుకుని,రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రస్తుత పిడి ఆక్ట్ కౌన్సిల్ మెంబర్ శ్రీ ఎం ఎస్ కే జైస్వాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకున్న బంకల రవీందర్,వనపర్తి జిల్లా కన్స్యూమర్ యాక్టివిస్ట్,పారా లీగల్ వాలెంటరీ. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ మెంబర్ మాధవి. క్యాట్కో తెలంగాణ చైర్మన్ వేముల గౌరీ శంకర్ రావు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులకు సన్మానం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 13 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులను సన్మానించి అభినందించిన గోపాల్పేట మరియు ఏదుల మండల విద్యాధికారి ధ్యారపోగు ప్రభాకర్ మరియు గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు, ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ వనపర్తి జిల్లా లోని 15 మండలాల్లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీల యొక్క సమగ్ర అభివృద్ధి, లక్ష్యంగా ఆ వర్గాల యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి (అస్పృశ్యత),అంటరానితనాన్ని రూపుమాపడంతోపాటు ఆయా వర్గాల పైన దాడులను, అవమానాలను నిరోధించడంలో కీలక భూమిక పోషించాలని నూతనంగా ఎన్నికైనటువంటి చింతకుంట విశ్వం బాబు రామచంద్రయ్య, ఎడవల్లి వీరప్ప, గౌరగల వెంకటేశు ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల కు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కేశపాగ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ ధ్వంసం అయింది...





**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 13 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాలుగా విద్యావ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు. డైట్ కళాశాల విశ్రాంత అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం ప్రభుత్వ బిఇడి కళాశాల ప్రాంగణంలో జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ ను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు, అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను గత ప్రభుత్వం విస్మరించి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆయన మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి విద్యా సంవత్సరం 9 వేల అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేశామని ఆయన గుర్తు చేశారు. ఇంకో తరం కష్టపడితే కానీ గత పది సంవత్సరాల కాలంలో జరిగిన నష్టాన్ని పూడ్చలేని స్థితికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని ఆయన అన్నారు. సంవత్సరానికి 72 వేల కోట్ల రూపాయలు కేవలం మిత్తులకే కట్టుతున్నామని , లక్షకోట్ల రూపాయలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బూడిదలో పోసిన పన్నీరు చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సరిదిద్దేందుకు భగీరథ ప్రయత్నమే చేస్తున్నామన్నారు. మహబూబ్ నగర్ నుంచి ఎంపిగా గెలిపించుకుని, తొలి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేస్తే , మహబూబ్ నగర్ కు తీరని నష్టం చేశారని ఆరోపించారు. 8000 కోట్ల రూపాయలు బకాయిలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మీకు చెల్లించలేదని, ఇప్పుడేమో పోరాటం చేస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క వర్గానికి అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అందరం కలిసి దుర్మార్గమైన పాలనను అంతమొందించామన్నారు, అందుకే తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రతి నియోజకవర్గానికి రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. మీరు ఇచ్చే సలహాలు సూచనలు స్వీకరిస్తామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ లో విద్యాభివృద్ధికి ఏఏ కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది అని నివేదిక ఇస్తే మీరు ఇచ్చే నివేదిక ను ముఖ్యమంత్రి గారికి అందించి అమలు చేయడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ జగపతి రావు, ఎస్ విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆదర్శ కౌన్సిలర్‌కు ఘనమైన సన్మానం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 13 (నిజం చెపుతాం) మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ 30 వ వార్డ్ కాన్సిలర్ వాకిటి శ్రీధర్ కు ఘనమైన సన్మానం మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్, 30 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీధర్ నేడు విఘ్నేశ్వర కాలనీకి రావడం జరిగింది, ఆయన ఈ విఘ్నేశ్వర కాలనీకి చేసిన కృషికి గాను, రోడ్లు వేయించడం, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం భగీరథ కనెక్షన్స్, వర్షాకాలంలో గతంలో చాలాసార్లు , దోమలు రాకుండా వేస్ట్ చెట్లు చదును చేయించడం, విఙ్జేశ్వర కాలనీ మంచిగా రోడ్లు రూపురేఖలు దిద్దుకోవడానికి కృషిచేసిన కౌన్సిలర్ గా ఆయన సేవ కార్యక్రమాలు విజయవంతం చాలా పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కృషికి గాను విఘ్నేశ్వర కాలనీవాసులు అందరు కలిసి శ్రీధర్ కి శాలువా పూల బొకేతో సత్కారం చేయడం జరిగింది.మిగిలిపోయిన సి సి రోడ్ల విషయం, విగ్నేశ్వర కాలనీ బోర్డు ఏర్పాటుకు త్వరలో పూర్తి చేయగలనని తెలియజేశారు, ఈ సందర్భంగా విఘ్నేశ్వర కాలనీవాసులు శ్రీధర్ కి కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, రమణ, సి కృష్ణయ్య, శివాజీ, కొండన్న, శంకర్, కిరణ్ కుమార్, రాందాస్, తిరుమలేష్, మహేష్, నాగేశ్వర్, రాంభూపాల్, బుచ్చన్న, గోపాలరావు, జమదగ్ని, శ్రీకాంత్, రమేష్, కురుమయ్య, ఆంజనేయులు, కొండన్న రంజిత్. మొదలైన వారు పాల్గొన్నారు.

# అన్యమతస్తులను తొలగించి తీరాల్సిందే

### - బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా



మచిలీపట్నం, జూలై 13,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోరాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ లో ఉన్న అన్యమతస్థులను గుర్తించి వారిని విధులనుంచి తొలగించి తీరాల్సిందే అని కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ డిమాండ్ చేసారు.ధర్మాదాయ శాఖ లో అధర్మంగా ఎందరో అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తూ కొనసాగుతున్నారని ఆరోపించారు.వీరిని గుర్తించి వీరిపై కఠిన చర్యలు తీసుకోవడంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పూర్తిగా విఫల మయ్యిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లోని అనేక ప్రముఖ పుణ్యక్షేత్రాలలో బయటకు కనపడని విధంగా అన్యమతస్థులు కొనసాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పుణ్యక్షేత్రాలలో ఉద్యోగాలు చేసుకొంటూ ,వేరే మత సాంప్రదాయాలను పాటించటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.వీరికైనా సిగ్గులేదా అని నిలదీశారు.ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం లో ఒక అన్యమతస్తుడిని గుర్తించారని,అతనిని కఠినంగా శిక్షించకుండా వేరే ప్రభుత్వ విభాగాలకు తరలించడం ఏమిటని ప్రశ్నించారు.దొరికితే దొంగలు,దొరకక పోతే దొరలు అన్న చందాన అన్యమతస్తులు దేవాదాయ ధర్మాదాయ శాఖ లో కొన్ని సంవత్సరాలుగా తిష్ట వేశారని దుయ్యబట్టారు.వీరిని గుర్తించటంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు పూర్తిగా విఫల మయ్యారని మండి పడ్డారు. ఉద్యోగాలలో జేరే టప్పుడు తాము హిందూ మతస్తులమని ,హిందూ మత ఆచారాలు త్రికరణ శుద్ధిగా ఆచరిస్తామని చెపుతూ డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేస్తున్నారని గుర్తుచేసారు.ఐతే దేవాదాయ శాఖ లో జీతాలు తీసుకుంటూ,వేరొక మతాన్ని దొంగచాటుగా స్వీకరించటం సిగ్గుచేటని విమర్శించారు.ఇటువంటివారిని ఎందుకు క్షమించాలని ప్రశ్నించారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించాలని కోరారు.

# రాజరాజేశ్వరి అమ్మవారి ఆషాడసారే మహోత్సవం

### - పార్వతమ్మవారికి గ్రామ ఆడపడుచులు ఆషాడసారే సమర్పణ



నిజం చెపుతాం న్యూస్:బిక్కవోలు ప్రతినిధి,జులై:13తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శివాలయంలో వేంచేసియున్న పార్వతి అమ్మవారికి కొవ్వూరి ప్రసాద్ రెడ్డి సీతామహాలక్ష్మి దంపతుల సంకల్పంతో,బిక్కవోలు వెంకటరమణ ఆచార్యులు శిష్యబృందం మరియు గ్రామ పెద్దలు,భక్తుల సహకారంతో ఆడపడుచులచే ఆషాడ సారే సమర్పించారు. ముందుగాఉదయం 9 గంటలకు శివాలయం వద్ద నుండి మొదలై విష్ణాలయం వద్దకు చేరుకుని అక్కడ ఆడపడుచులందరూ పసుపు కుంకుమ పళ్ళు పువ్వులు స్వీట్స్ సారే కు సంబంధించిన అన్ని రకాలు,సారే పల్లాలతో, రథంపై రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి గ్రామోత్సవంగా భక్తి సంకీర్తనలు,గోవింద నామాలు భజనలతో గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ శివాలయం వద్దకు చేరుకుని అమ్మవారికి సారే సమర్పించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ఉద్యాన శాఖలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో కొన్ని పథకాల ద్వారా రైతులకు రాయతీ లు అందజేస్తుంది:-ఉద్యాన శాఖ అధికారి అల్లం నాగదేవి శ్రీ



నిజం చెపుతాం న్యూస్ అనపర్తి జూలై 13 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం:ఉద్యాన శాఖలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో కొన్ని పథకాల ద్వారా రైతులకు రాయతీలు అందిస్తుందని ఉద్యాన శాఖ అధికారి అల్లం నాగదేవిశ్రీ తెలియజేశారు.ఆమె మాట్లాడుతూ ఉద్యాన శాఖలో రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు వివరిస్తూ 1. ఎన్ఎంఈఓ – %శీ% పి( నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్)ఇది కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక కార్యక్రమమని,దేశంలో తినదగిన నూనెలో ఆత్మ నిర్భరత సాధించేందుకు ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించేందుకు రూపొందించబడిందని,ఆయిల్ ఫామ్ సాగుకు ఒక హెక్టార్కు 143 మొక్కలు అవసరమవుతాయని,ఒక మొక్క ఖర్చు 193 రూపాయలని,దీనికి ప్రభుత్వం 100% రాయితీ అందజేస్తుందని,దీని సాగుకి అనుకూలంగా మొక్కకి మొక్కకి మధ్య దూరం 9 మీటర్లు ఉండేలా త్రికోణ పద్ధతిలో నాటుకోవాలని,ఆయిల్ ఫామ్ ఫలదీకరణం చెందడానికి నాలుగు సంవత్సరాల వ్యవధి ఉంటుందని,ఈ నాలుగు సంవత్సరములో మొక్కల మధ్య రైతులు మొక్కజొన్న, మినుములు, బొప్పాయి, అరటి ,కూరగాయలు అంతర పంటలుగా పండించుకోవచ్చు అని,ఇలా అంతర పంటలు వేసి నందుకు సంవత్సరం కి 5250రూపాయలు ఒక హెక్టారుకు (నాలుగు సంవత్సరములకు రూ 21000రాయితీ) అందజేస్తున్నారని,అంతర పంటలతో పాటు ఎరువులకి మరియు పురుగుమందులకి గాను సంవత్సరం కి 5250 రూపాయలు ఒక హెక్టారుకు (నాలుగు సంవత్సరములకు రూ 21000రాయితీ) అందజేస్తున్నారని,2. సిడిబి (కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్) ద్వారా కొబ్బరి వేసుకున్న రైతులకి కేంద్ర ప్రభుత్వం రాయితీ అందజేస్తుందన్నారు.3. ఎం ఐ డి హెచ్ (మిషన్ ఆన్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్) మరియు ఆర్కే ఈ వై (రాష్ట్రీయ కృషి వికాస యోజన) ద్వారా పండ్ల తోటలు మామిడి, జీడి మామిడి, బొప్పాయి, జామ, నిమ్మ, టిష్యూ కల్చర్ అరటి , డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరిలో కోకో మరియు ఆయిల్ ఫామ్ లో కోకో (ఒక రైతు 5 ఎకరాల వరకు) మరియు పూల తోటలు బంతి, గులాబీ, చామంతి, లిల్లీ , మల్లి (ఒక రైతు 2.5 ఎకరాల వరకు) రాయితీలు పొందచ్చు అన్నారు. చిన్న మరియు సన్న కారు రైతులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ ఈ జి ఎస్)ద్వారా పండ్ల మరియు పూల తోటలు విస్తరణ కార్యక్రమం చేపట్టిందని .కూరగాయలు పండించే రైతులు హైబ్రిడ్ కూరగాయల విత్తనం (ఒక ఎకరానికి 1200/– రూపాయలు) మరియు హైబ్రిడ్ కూరగాయల పెంపకం (ఒక ఎకరానికి 8000/– రూపాయలు) పథకాల ద్వారా రాయితీలు పొందచ్చున్నారు.తీగజాతి కూరగాయలు పండించే రైతులు శాశ్వత పందిరిలో ( పర్మినెంట్మండల్ )వేసుకోవడానికి లక్ష రూపాయలు ఒక ఎకరానికి రాయితీ ఇస్తున్నారన్నారు .4. ఏపీఎంఐపి (ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు) డ్రిప్ కి చిన్నా మరియు సన్న కారు రైతులు ఎస్సీ, ఎస్టీకి చెందిన వారికి (ఐదు ఎకరాల లోపు) 100% రాయితీ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని,చిన్నా మరియు సన్న కారు రైతులు ఎస్సీ, ఎస్టీ మినహాయించి 90% రాయితీ (ఐదు ఎకరాల లోపు)రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు .ఐదు నుండి పది ఎకరాలు ఉన్నవారికి 70% రాయితీ మరియు 12.30 ఎకరాలు మరియు పైన ఉన్నవారికి 50% రాయితీ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని,స్ప్రింక్లర్లు కి అన్ని వర్గాల వారికి 50% రాయితీ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఆమె తెలిపారు

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

### - డాక్టర్ రాఘవేంద్రరావు.



కాకినాడ, జూలై 13 (నిజం ప్రతినిధి)మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం కనుక ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడానికి బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాఘవేంద్రరావు పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో వన్ స్టెప్స్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటిముందు మొక్కలు నాటడంతోపాటు వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. భావితరాలకు ఆక్సిజన్ కొనే పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి ముందు మొక్క నాటాలని అన్నారు. వృక్ష సంపద ఆధారంగానే భవిష్యత్తులో మానవాళి మనుగడ సాధ్యమని డాక్టర్ రాఘవేంద్రరావు తెలిపారు. సొసైటీ అధ్యక్షులు జోగా రామకృష్ణ మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని గ్రీనరీగా చేయడం కోసం ఇప్పటికే తాము 20 వేల మొక్కలు నాటామని, లక్ష మొక్కలు నాటాలనేది తమ లక్ష్యమన్నారు. . ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సీతారామరాజు, ఆనంద్, వీర బ్రహ్మం, సుధాకర్, శేషగిరిరావు, చేయూత రవి, కామేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రామారావు, ఎరవిల్లి కృష్ణ ,అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు,రాజా, ఐరెడ్డి వెంకటరావు, పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

.

# ముగిసిన రాష్ట్ర గైనిక్ సదస్సు...




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో ( రామరాజు) జూలై 13: –ఆంధ్రప్రదేశ్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఒబిస్టిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ( ఏపీ సి ఓ జి ) ఆధ్వర్యంలో స్థానిక రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సైంటిఫిక్ ప్రోగ్రాం ఆదివారంతో ముగిసింది. ఈ సదస్సుకు సుమారు 1300 మంది వైద్యులు ఆంధ్ర, తెలంగాణలతో పాటుగా 15 మంది జాతీయ స్థాయిలో హాజరయ్యారు. ఈ సదస్సులో నూతన ప్రసూతి వైద్య విధానంపై చర్చించారు. అలాగే వైద్య రంగంలో వస్తున్న ఆవిష్కరణలను చర్చించారు. నూతన ఆలోచనలతో శస్త్ర చికిత్స చేసే విధానాలను వివరించారు. కుట్టు కోత లేకుండా శస్త్ర చికిత్స చేసే విధానాలను వివరించారు. కోలా శశికళ, పద్మశ్రీ మంజుల అనగాని, కలకత్తాకు చెందిన భాస్కర్ షా, శాంతకుమారిలు నూతన వైద్య విధానంపై బోధించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ ఎస్ లావణ్య కుమారి, ఏపీ సి ఓ జి కాకినాడ సభ్యులు వైద్యులు వై అనురాగమయి, వి గీతశ్రీ, లక్ష్మీ కిరణ్, రవికుమార్, శ్రీధర్, సత్యవతి, కొండమూరి సత్యనారాయణ, సరస్వతి తదితరులు హాజరయ్యారు.

# ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా అభివృద్ధి కోసం కష్టపడదాం..

### - ఎమ్మెల్యే బత్తుల పిలుపు
### - రాజానగరంలో “జనశ్రేణుల ఆత్మీయ సమావేశం” అత్యంత విజయవంతం...
### - నియోజకవర్గం నా కుటుంబం..శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి
### - జనసంద్రంగా మారిన సమావేశ ప్రాంగణం....
### - జనశ్రేణుల కేరింతలతో దద్దరిల్లిన సమావేశ ప్రాంగణం...

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నిజం బ్యూరో ( రామరాజు) జూలై 13 :-వేసే ప్రతీ అడుగు, ప్రతీ ఆలోచన రాజానగరం సర్వతో ముఖాభివృద్ధి కోసం.. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణప్రణాళికాబద్ధంగా, నిర్దిష్టమైన గమ్యంతో శరవేగంగా రాజానగరం సమగ్రాభివృద్ధి, జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన ప్రజలకు చేరువయ్యింది. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో అందరి సహకారంతో రాజానగరం నియోజకవర్గాన్ని మోడల్ (ఆదర్శ) నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే అహర్నిశలు శ్రమిస్తున్న రాజానగరం గౌరవ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో రాజానగరం రాయల్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశానికి రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 83 గ్రామాల జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారుఈ సందర్భంగా శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ 13 నెలల తర్వాత తిరిగి ఆత్మీయ సమావేశంలో మనం కలుసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంది. రాజానగరం నియోజకవర్గం నా కుటుంబం. నియోజకవర్గంలో ఒకసారి చిన్నచూపు చూచినందుకే తామేటో చూపించామని వారు ఎన్ని కామెంట్లు చేసినా మనకు పవన్ కళ్యాణ్ సూచించింది కేవలం అభివృద్ధి కోసం కృషి చేయాలని అలాంటి కామెంట్స్ ని పట్టించుకోవద్దని అన్నారు.. తాము నియోజకవర్గంలో అన్న , అక్క, వదిన లాంటి అనుబంధం సంపాదించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి తాము ఒక ఆడపడుచుని ఎవరు ఏ అవసరం వచ్చినా తమను కలిస్తే పరిష్కారానికి సహకరిస్తామన్నారు. ప్రతిపక్షంలో ఉండగానే తమ కుటుంబం ఎన్నో సేవలందించిందని ఇప్పుడు రాష్ట్ర నిధులతో పాటు ఎవరికీ ఏ కష్టం వచ్చినా సహాయ సహకారాలు ఇస్తారని సిద్ధంగా ఉన్నామన్నారు. బత్తుల కుటుంబం అంటే రాజనగరం నియోజకవర్గ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలియజేసారు. నియోజకవర్గంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని చూడలేక వైసిపి నాయకులు ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు. వీటిని ఎవరూ పట్టించుకోవద్దు. అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒకే ఒక మాట చెప్పారు మీరు రౌడీ రాజకీయ చేయొద్దు, గుండా రాజకీయం చేయొద్దు , బెదిరింపులు బెదిరించొద్దు, మీరు చేయాలనుకునే పని చేయండి, ప్రజల వద్దకు వెళ్ళండి , వాళ్ళ సంక్షేమ పాలన గురించి ఆలోచించండి , ప్రతీ ఒక్కరి కష్టం మీ కష్టం అని భావించి వారి కోసం పనిచేయండి తప్ప రౌడీయిజం జోలికి వెళ్ళొద్దు సర్వేజనా సుఖినోభవంతు అనే మాట తప్ప రౌడీ మాటలు రాకూడదని పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగింది. నేను సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ చేయడానికి వెళ్ళేటప్పుడు వైసిపి వారి ఇళ్లకు వెళ్ళినప్పుడు ఎంతో ప్రేమతో పలకరించి చెక్కులు అందజేశాము. వైసిపి నాయకులు ఇంకా మాట్లాడుతూ వాళ్ళని చంపేద్దాం, వీళ్ళని పొడిచేద్దాం, వీళ్ళని నరికేద్దాం, వాళ్ళ కార్లు ఆపేద్దాం, గేట్లు దాటనివ్వొద్దు, వాళ్ళ నాలుకలు కోసేద్దాం, ఇవే మాటలు చెప్తారు తప్ప ప్రజలకు ఎం చేస్తారో ఒక్కసారి కూడా చెప్పలేదు. రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ తోడుగా ఉంటారని ఆశిస్తున్నాను. తాటాకు చప్పుళ్లకు భయపడొద్దు మీ వెనకాల నేను ఉన్నాను, మీరు ముందడుగు వేయండి అని ఆనాడు పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగింది. కృషారామా అంటూ రామకోటి రాసుకునే వయసులో రౌడీ రాజ్యాంగం అని పిల్లలకు చెప్పడం దారుణం. మీరు మంచి మాటలు చెప్తే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు అవుతాయి . ఈ రోజు మీరు 11 సీట్లకు పరిమితమయ్యారంటే మీ రౌడీ రాజ్యం మిమ్మల్ని పరిమితం




చేసింది. మన గ్రామాల్లో ఎటువంటి సమస్య వచ్చినా కలిసి కూర్చుని ఎన్డీయే కూటమికి సపోర్ట్ చేయాలనీ కోరుతున్నాను.. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు లాగా ముగ్గురు నాయకులు మోడీ , చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ఉన్నారు. వారి మార్గంలో మనమందరం కలిసి నడిచి మరొక్క 15 సంవత్సరాలు జనసేన జెండా రాజానగరం నియోజకవర్గంలో రెప రెప లాడేలా కృషి చేస్తారని ఆశిస్తున్నాను. అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ మొట్ట మొదటిగా ప్రకటించిన సీటు రాజానగరం నియోజకవర్గం. రాజానగరం నియోజకవర్గం పవన్ కళ్యాణ్ గుండెల్లో నిలిచిపోతుందని తెలియజేస్తున్నాను.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## కత్తితో హత్యాయత్నం



కాకినాడ, జూలై 13 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా కరప మండలానికి చెందిన బేరి చంద్ర శేఖర్ అతని చిన్నాన్న బేరి రామకృష్ణ కి ఆస్తి తగాదాలు ఉన్నాయి. బేరి రామకృష్ణ కొడుకు మావయ్య అమజాల వీర రాఘవ్ బిక్కవోలు లో ఉంటాడు. బాధితుడు తన అల్లుడు కి సపోర్ట్ గా ఉంటున్నాడని ముద్దాయి బేరి చంద్రశేఖర్, అతని తల్లి రెండు రోజుల క్రితం రాజీ చేసుకోవచ్చని ఫోన్ చేసి పిలిచారు. ఆదివారం వారి బంధువుల ఫంక్షన్ కి వచ్చినప్పుడు మాట్లాడదామని బాధితుడు చెప్పాడు. ఆదివారం వీరరాఘవ్ అతని కుటుంబ సభ్యులు కరప వచ్చారు. తన అల్లుడు ఇంటి దగ్గరకు వచ్చే సరికి హత్య చేయాలనే ఉద్దేశ్యం తో ఉన్న చంద్రశేఖర్, అతని తల్లి కత్తితో ఎదురు చూస్తున్నారు.ముందు గా ఆ ఇంటికి ఉన్న సిసి కెమెరా బద్దలు గొట్టారని , తర్వాత వీరరాఘవ్ ఇంటి దగ్గరకు రాగానే ముద్దాయి తల్లి వీరరాఘవ్ చేతులు పట్టుకోగా చంద్రశేఖర్ కత్తితో మెడ నరక బోతుండగా అతను ఆమె నుండి వదిలించుకుని చేయి అడ్డు పెట్టగా కుడి చేయి , భుజం పై రెండు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. చంద్రశేఖర్ నరికడమే కాకుండా ఎవరికో ఫోన్ చేసి పోలీస్టేషన్లో మేనేజ్ చేయమని చెప్పడాని వీరరాఘవ్ చెప్తున్నాడు. వీరరాఘవ్ ని స్థానికులు హుటాహుటిన జిజిహెచ్ కి తరలించారు. ప్రస్తుతం అతనికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ గారు కాకినాడ సెజ్ ను మరిచి పోయారా

- కాకినాడ సెజ్‌లో నిరుపయోగంగా వేల ఎకరాల భూములు.
- పరిశ్రమలు పెట్టండి లేదా తిరిగి భూమి పేదలకు ఇవ్వండి.
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు.
- స్మార్ట్ మీటర్లు ను మీ ఇంటికి తీసుకువస్తె వారి ముందే బద్దలు కొట్టండి
- సీపీఐ జిలా నేతలు కె బోడకొండ, తోకల ప్రసాద్ పిలుపు

కాకినాడ, జూలై 13 (నిజం ప్రతినిధి):కాకినాడ సెజ్ ప్రాంతంలో పరిశ్రమల జాడ కనిపించడం లేదని పరిశ్రమలు వస్తే తమకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువత ఆశలపై ప్రభుత్వాలు ఏళ్ల తరబడి నీళ్లు చల్లుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు ఆదివారం మధ్యాహ్నం స్థానిక పొన్నంమండ రామచంద్ర రావు భవన్ లో సీపీఐ కాకినాడ నగర 23 వ మహాసభ పప్పు ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. అంతకుముందు పార్టీ పతకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు ఆవిష్కరించారుఅనంతరం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నమండ రామచంద్ర రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ముందుగా మధు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయని అంతా ఎదురుచూస్తున్నారని కానీ, ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆయన అన్నారు కాకినాడ సెజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను 2003లో ప్రారంభించారని 2005 డిసెంబర్, 2006 జనవరిలో భూసేకరణకు నోటిఫికేషన్ జారీ అయ్యిందిని కాకినాడ పరిసరాల్లో ఓఎన్‌జిసి ఆధ్వర్యంలో రిఫైనరీ ఏర్పాటుతో సహా పలు ఆయిల్ కంపెనీలు తీసుకొస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పుకొచ్చిందిని . నాడు 2,587.50 ఎకరాల పరిధి మేరకు మాత్రమే కాకినాడ సెజ్‌కు కేంద్రం అనుమతులిచ్చిందిని కానీ, రాష్ట్ర ప్రభుత్వం 5,120 ఎకరాలను రైతుల నుంచి బలవంతంగా సేకరించిందిని మధు విమర్శించారు 19 ఏళ్లు దాటుతున్నా పరిశ్రమలు రాకపోగా భూములన్నీ ఖాళీగానే ఉన్నాయిని ఏళ్లు గడుస్తున్నా సెజ్ భూముల్లో పట్టుమని పది ఎకరాల విస్తీర్ణంలోనైనా కార్యకలాపాలు కనిపించడం లేదని చైనాకు చెందిన పల్స్ ఫ్లష్ అనే సంస్థ బొమ్మల తయారీ యూనిట్ నడుపుతోందిని మరో మూడు ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు మాత్రమే నెలకొల్పారుని అన్నారు కొందరు మహిళలకు మాత్రమే వీటిలో ఉపాధి లభిస్తుంది. రూ.32 కోట్లతో కాకినాడ పెట్రో కారిడార్ పేరుతో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తామని ఎన్నో ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం తప్ప పనులు జరిగిన దాఖలాలు లేవని విమర్శించారు ఏ ఉద్దేశంతో అయితే రైతుల నుంచి భూములు తీసుకున్నారో ఆ ఉద్దేశం నెరవేరలేదని, సెజ్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గతేడాది నవంబర్ 4న పిఠాపురం పర్యటనలో పవన్ కల్యాణ్ అన్నారని కాకినాడ సెజ్‌లో పరిశ్రమలు తెచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు గతేడాది జులై 3న జరిగిన బహిరంగ సభలో సైతం హామీ ఇచ్చారని భారీ మెజారిటీతో గెలిపించిన తరువాత పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు పట్టణంలోని ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలోనూ ఆయన సెజ్ గురించి ప్రస్తావించారని కానీ, ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని విమర్శించారు సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ లు మాట్లాడుతూ



స్మార్ట్ కరెంట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించండని, కరెంట్ బిల్లులు పెంచేందుకే స్మార్ట్ మీటర్లు బిగింపు అని, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దుకై ఊరంతా ఏకమవ్వాలని, స్మార్ట్ మీటర్ల్ని బద్దలు కొట్టండి వారు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపెందుకు, ఆదాని ఆదాయాన్ని పెంచేందుకు స్మార్ట్ మీటర్లను బిగింపు ఒప్పందంలో భాగంగా లాభం చేకూర్చేందుకు స్మార్ట్ మెటల్ బిగింపు ప్రక్రియ జరుగుతుందని, ప్రజలకు ఉరితాడులు బిగించే చందంగా స్మార్ట్ మీటర్లు బిగించుటకు ప్రయత్నం వారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే మీ ఇంట్లో ఫ్యానో, ఫ్రిడ్జ్, టీవీ అన్ని ఆపిన, మీటర్ మాత్రం గిరగిరా గిరా తిరుగుతా ఉంటుందిని. బిల్లు కట్టేందుకు మీ కళ్ళు గిరా గిరా తిరిగే పరిస్థితి వస్తుందని వారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు పై ప్రజలంతా ఏకమవాలని ముక్తకంఠంతో స్మార్ట్ మీటర్ల రద్దు చేసే వరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాట ఉద్యమం ఉంటుందని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి టి అన్నవరం, మహిళా సంఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని, ఆర్టీసీ నాయకులు ఎమ్మెస్, అగ్రిగోల్డ్ నాయకులు రాంబాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు జయకుమార్, ఏఐవైఎఫ్ నాయకులు కాశీ విశ్వనాథ్ తదితరులు ప్రసంగించారు.

## నూతన ప్రసూతి వైద్య విధానం పై ఆవిష్కరణలు




కాకినాడ, జూలై 13 (నిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఒబిస్ట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ( ఏపీ సి ఓ జి) ఆధ్వర్యంలో స్థానిక రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సైంటిఫిక్ ప్రోగ్రాం ఆదివారంతో ముగిసింది. ఈ సదస్సుకు సుమారు 1300 మంది వైద్యులు ఆంధ్ర, తెలంగాణలతో పాటుగా 15 మంది జాతీయ స్థాయిలో హాజరయ్యారు. ఈ సదస్సులో నూతన ప్రసూతి వైద్య విధానంపై చర్చించారు. అలాగే వైద్య రంగంలో వస్తున్న ఆవిష్కరణలను చర్చించారు. నూతన ఆలోచనలతో శస్త్ర చికిత్స చేసే విధానాలను వివరించారు. కుట్టు కోత లేకుండా శస్త్ర చికిత్స చేసే విధానాలను వివరించారు. కోలా శశికళ, పద్మశ్రీ మంజుల అనగాని, కలకత్తాకు చెందిన భాస్కర్ షా, శాంతకుమారిలు నూతన వైద్య విధానంపై బోధించారు ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ ఎస్ లావణ్య కుమారి, %ూ్రాజూ+% కాకినాడ సభ్యులు వైద్యులు వై అనురాగమయి, వి గీతశ్రీ, లక్ష్మీ కిరణ్, రవికుమార్, శ్రీధర్, సత్యవతి, కొండమూరి సత్యనారాయణ, సరస్వతి తదితరులు హాజరయ్యారు.

## అట్టహాసంగా నాయీబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక...







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 13 :-ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ సూర్యకళా మందిరంలో తెలుగు రాష్ట్రాల నాయీబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అట్టహాసంగా జరిగింది. విశిష్ట అతిథులుగా విశ్వధర్మ పరిరక్షణ ఐక్యవేదిక, రాష్ట్రీయ పరశురామ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ జ్యోతిష్యులు కృష్ణమాచార్య గురూజీ, ఆంధ్రరాష్ట్ర నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదా శివం, గౌరవ అతిథులుగా వ్యవసాయ శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ ఇవ్వల రామకృష్ణ మూర్తి, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ రిటైర్డ్ ట్రైనింగ్ ఆఫీసర్ ఇరవాడ జగన్మోహన రావు, ఐడియల్ కళాశాల గణిత శాస్త్రం హెచ్వోడీ దాలిపర్తి రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విశ్రాంత పర్యవేక్షకులు కాంపాటి వి వి సత్యనారాయణ విచ్చేశారు , . ధన్వంతరి నాయీబ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయిబ్రాహ్మణ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గురూజీ కృష్ణమాచార్య, చైర్మన్ సదాశివం గారలను మంగళ వాయిద్యాలతో పుష్పములతో సాదర స్వాగతం పలికి కార్యక్రమానికి అసోసియేషన్ పెద్దలు సాదర స్వాగతం పలికారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు విద్య, ఉపాధి మరియు వివిధ రంగాల్లో రాణించా లన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి రుణాలను సద్వినియోగం చేసు కుని ఆర్థికంగా ఎదగాలన్నారు. మరియు ఈ రోజు ఇక్కడకు వచ్చిన యువతీ యువకులు సరైన జోడిని ఎంచుకుని నిండు నూరేళ్ళు సంతోషంగా జీవించాలని అన్నారు వివాహ పరిచయ వేదికకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వివిధ జిల్లాల నుండియువతీ, యువకులు వారి తల్లిదండ్రులు వివిధ జిల్లాల నాయకులు సుమారు 1000 మంది హాజరయ్యారు, . నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు కోరుప్రోలు నూకరాజు, యానాపు ఏసు, లంక రత్నారావు, అసోసియేషన్ ఫౌండర్ సభ్యులు డాక్టర్ ఐ వెంకటరత్నం , చల్లపల్లి నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు దంగేటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వేములూరి గణపతిరావు, కోశాధికారి పెదపూడి వీరభద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడపాటి మాచర గణేష్ , నడింపల్లి పాపారావు , తీపర్తి విజయ్ డాక్టర్ కొమ్మన తాతారావు, డి ముక్తేశ్, కాగితాలపల్లి చంద్రరావు , జి వి. రామకృష్ణ, ప్రమోద్ ,వి వెంకటేష్ , కె భరత్ వీర్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో :- యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై 13 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని,ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, అభివృద్ధి సంక్షేమం తెలియపరిచేలా ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బిక్కవోలు గ్రామంలో జరిగినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన మొత్తం. 19 కోట్ల 10 లక్షల రూపాయలని. అనపర్తి నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు రూ. 160.3 కోట్ల రూపాయలు, రైల్వే శాఖ నుండి 292.10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుంది,అనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మొత్తంగా 452.4 కోట్ల రూపాయలు,సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ది మొత్తం రూ. 314.02 కోట్లు అని తెలియజేశారు.అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని మనోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు బిక్కవోలు గ్రామం నాయకులుకార్యకర్తలు,అభిమానులు తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు

## రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేద్దాం:- అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం:- వైయస్సార్సీపి బిక్కవోలు మండలం విస్తృతస్థాయి సమావేశం బిక్కవోలు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు ఎగనామం పెట్టారని కొత్తగా అభివృద్ధి ఎక్కడా కన్పించలేదని,ఇటువంటి తరుణంలో ప్రజల పక్షాన పోరాటంచేద్దామని,వైయస్ఆర్‌సీపీ అధిష్టానం పిలుపునిచ్చిన 'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేద్దామని పిలుపునిచ్చారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏడాదికి రూ.20వేలు, నిరుద్యోగులకు రూ.3వేలు, 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500, అలాగే 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీద్దామని పార్టీ శ్రేణులకు బిక్కవోలు మండలం కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి(బుజ్జి)పిలుపునిచ్చారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మన నియోజకవర్గాన్ని,అలానే బిక్కవోలు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాము అని గుబ్బల లాజర్ బాబు(మండల అధికార ప్రతినిధి) పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా చంద్రబాబు మోసాలను ఎండగడదాము అని బొడ్డు ముత్యాల రావు (వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ) పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసులు, బెదరింపులకు భయపడకుండా వైయస్ఆర్‌సీపీ శ్రేణులు గట్టిగా నిలబడ్డారని, ఇదే స్ఫూర్తితో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల గురించి వివరిద్దామని సబ్బెళ్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు.కూటమి పాలన అడుగడుగునా దగా అని కలిశెట్టి పాల్గున్న (మండల రైతు విభాగం అధ్యక్షులు)పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణా రెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్) పోతుల ప్రసాద్ రెడ్డి బుజ్జి (మండల పార్టీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ),బుద్దల కన్నారావు, కోరుకొండ నాగేశ్వరావు, తమ్మిరెడ్డి నాగ శ్రీనివాసరెడ్డి, రవీంద్ర పాపారెడ్డి, గండికోట వీర భద్రరావు(రంగాపురం గ్రామసర్పంచ్), ఇల్లపల్లి సతీష్, కొవ్వూరు వెంకట రామారెడ్డి, ఎంపీటీసీ సుజాత వీర రాఘవరెడ్డి, ఎంపీటీసీ మేడపాటి ఆనంద్ రెడ్డి, గుబ్బల లాజర్ బాబు (మండల అధికార ప్రతినిధి), కోనాల రామకృష్ణారెడ్డి (వార్డ్ నెంబర్ ),సత్యంశెట్టి వెంకటరమణ (కాపవరం సర్పంచ్), మారెళ్ళ భీముడు, కర్రి త్రినాధ్ రెడ్డి, విస్సకోటి సుబ్బారావు, సత్తి హరిప్రసాద్ రెడ్డి, సత్తి నాగిరెడ్డి రాజా, ఎంపీటీసీ పీవీ,ఆనంద్,లాయర్ శ్రీను, సత్తిబాబు, ఊలపల్లి మాజీ సొసైటీ అధ్యక్షులు గండ్రల విజయశేఖర్ రెడ్డి, గులపల్లి రాంబాబు, తొండాపు కాశీ, అరికిరేవుల వాసిరెడ్డి వాసు (మండల ప్రసార కమిటీ అధ్యక్షులు),తోటపేట మల్లేశ్వరరావు పార్టీ నాయకులు, మండల నేతలు,గ్రామ నేతలు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగాఖండిస్తున్నాం

**- కార్యాలయం పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి**
**- బీసీ సంక్షేమ సంఘం ఎంబడి.చంద్రశేఖర్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 13 (నిజం చెపుతాం)బీసీ ల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై, అతని కార్యాలయంపై జరిగిన దాడిని. నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు ఎంబడి. చంద్రశేఖర్ ఖండించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బీసీ ల ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్రంలో నిస్వార్థంగా పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న పై దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిని యావత్ బీసీ సమాజంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, ఈ దాడి వెనకున్న సూత్రధారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దాడి ఘటనకు సూత్రధారులు, పాత్రధారులను కఠినంగా శిక్షించాలని, తీన్మార్ మల్లన్నకు తగిన భద్రత కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదని, బీసీలపై ఈ దాడులు ఇలాగే కొనసాగితే భవిష్యత్ పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి వస్తుందని, వ్యక్తుల పట్ల భిన్నభిప్రాయాలు ఉంటే దానిని ఖండించడానికి వివిధ మాధ్యమాలున్నాయని, భౌతిక దాడులకు పాల్పడితే సహించేది లేదని అన్నారు.

# కన్నుల పండగ గా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం





**- అయన అడుగు జాడలలో నడవాలి**
**- విగ్రహాలు కాదు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి**
**- అంబేద్కర్ విగ్రహ దాతలు వసంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి పలువురు అభినందనలు**

తలమడుగు జులై 13( నిజం చెపుతాం ప్రతినిధి ) : విగ్రహ ఆవిష్కరణ లే కాదు అయన ఆశయాలకు అనుగుణంగా అందరం ముందుకు సాగాలని అలా సాగినప్పుడు మాత్రమే అయన ఆశయాలకు మనం విలువ ఇచ్చినట్లు అని రాష్ట్ర మంత్రి జిల్లా ఇంచార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు తలమడుగు మండల కేంద్రం లో ఆదివారం నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు అయన ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఈ దేశం లో అణగారిన వర్గాలకు ఆశ దీపంలా ఈ దేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా మారడం లో అయన కృషి ఎనలేనిది అన్నారు అలాగే మండలం లోని పలు సమస్యలు విన్నవించగా సానుకూలంగా స్పందించారు మండల కేంద్ర లో అంబేద్కర్ భవన నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఎంపీ నిధుల నుండి 50 లక్షలు మంజూరు చెయ్యాలని ఎంపీని కోరారు . అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆనాడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయకపోయి ఉంటే ఈరోజు ఎమ్మెల్యే అయ్యేవాడిని కాదని అన్నారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిన మహా నాయకుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావడం అదృష్టంగా భావిస్తున్ననన్నారు. ఈ సందర్భంగా అనేకమంది దళిత గిరిజనులు గురుకులాల్లో సీట్ల కొరకు ఇబ్బందులు పడుతున్నారని అందుకొరకు అన్ని గురుకుల క్లాసులల్లో సీట్ల సంఖ్య పెంచి దళిత గిరిజనులను ఆదుకోవాలని మంత్రి గారిని కోరారు. అదేవిధంగా ఎలాంటి ఆర్థిక స్తోమత లేని చదుకోలేని దళితులకు కచ్చితంగా దళితబంధు పునప్రారంభించి అలాంటి దళిత కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంపీ మాట్లాడుతూఅట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ విశేష కృషి చేశారన్నారు. అంబేద్కర్ చూపిన బాటలోనే మనమందరం కూడా నడిచి పేదవారి ఆకలి తీర్చడం కోసం, బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు విగ్రహ దాతలు అయిన కాటిపెల్లి వసంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు కార్యక్రమం లో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ నియోజకవర్గ నేతలు జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆషాడ బోనాల సందర్భంగా బోనమెత్తిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



తలమడుగు జులై 13 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ఆషాడ బోనాల జాతర సందర్భంగా తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో జరిగిన బోనాల జాతరలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గపాల్గొని బోనమెత్తుకొని అమ్మవారికి సమర్పించారు. సుంకిడి గ్రామం నుంచి బోనమెత్తుకొని గ్రామ ఆవరణలో గల పోచమ్మ ఆలయానికి గ్రామమంతా బోనాలతో కదిలింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**- ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మేరావత్ కిషన్ సింగ్ నాయక్..**



మాడ్గుల జులై 13 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని పలుగుతండా గ్రామపంచాయతీలో వెలిసిన కాల్యా వంశస్థుల ఆరాధ్య దేవుడైన వడ్యా బావోజి మఠం ఆవరణంలో విద్యుత్ దీపాల కొరకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి ఆదివారం సింగిల్ ఫేస్ విద్యుత్ 25 కేవి బుడ్డిని ఏర్పాటు చేయించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు మేరావత్ కిషన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో విద్యుత్ దీపాలకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసిన సందర్భంగా తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేరావత్ రమేష్ నాయక్, మేరావత్ రవి, గురు పూజారి బావోజి లిమియా,మేరావత్ లాలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్లకు వేములనర్వలో ఇంటి స్థలాల పంపిణీ

**- ముఖ్య అతిథులుగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు ఆలీ.**




షాద్ నగర్ జూలై 13 (నిజం చెపుతాం)బీ కేశంపేట్ మండల్ తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేశంపేట మండలం, వేములనర్వ గ్రామ శివారులో సినీ ఆర్ట్ డైరెక్టర్లకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,ప్రముఖ సినీ నటుడు ఆలీ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. సినీ రంగంలో కళాకారుల కృషి, ప్రతిభ ఎనలేనివని కొనియాడారు. వారికి ఇంటి స్థలాలు లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ఆలీతో పాటు పలువురు సినీ డైరెక్టర్లు, నటులు పాల్గొన్నారు. ఈ స్థలాల పంపిణీతో ఆర్ట్ డైరెక్టర్ల దీర్ఘకాలిక స్వప్నం నెరవేరిందని, ఇది వారి కుటుంబాలకు భద్రతను చేకూరుస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

# ఘనంగా బోనాల సంబురాలు.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి, జులై 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఆషాఢ మాసం అమ్మవారి బోనాల సంబురాలు అంబరాన్నంటాయి. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ మరియు టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణం, బోనాల ఉత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మెయిన్ రోడ్డు వద్ద గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉ ండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. బోనాల పండుగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, డాకయ్య గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కే ఎన్ రాములు, శ్రీకాంత్ దేవులపల్లి, తంబి, సైదులు యాదవ్, మహేందర్, దినేష్, ప్రభాకర్, సురేష్, సలీం, సాయి, ఆదర్శ్ నగర్ ఎల్లమ్మ టెంపుల్ కమిటీ మెంబర్స్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ



శేరిలింగంపల్లి, జులై 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ ప్రగతి ఎనక్లేవ్ లో ప్రసాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఉ చిత మెగా వైద్య శిబిరం. పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ మొవ్వ సత్యనారాయణ అన్నారు ఆదివారం నాడు మియాపూర్ డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ లోని పరిధి లో ప్రగతి మండపంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ శ్రీ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవ చేయాలనే ఆలోచనతో ప్రసాద్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చిన సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్ధారించడం అభినందనీయమన్నారు పేద ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉ ంచుకొని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు . ప్రసాదు ఫౌండేషన్ వారు ఆధ్వర్యంలో మేడి కోవర్ హాస్పిటల్ వారు కార్డియాక్ ఆర్థోపెటిక్ ఆంకాలజీ గైనకాలజీ, పీడియాట్రిక్ ,కంటి వైద్య పరీక్షలు ,దంత వైద్య పరీక్షల సమయంలో,ఆంకాలజీ వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మియాపూర్ ప్రముఖులు సమ్మెట ప్రసాద్, శ్రీరాం ప్రభూ బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా నాయకులు రాజమళ్ళ నాగేశ్వర గౌడ్, బిజెపి మియాపూర్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, బీజేపీ నాయకులు పట్టాభిరామ్ హౌ ఇస్ బెడ్ దిగిన అధ్యక్షులు జితేంద్ర సీనియర్ నాయకులు శ్రీధర్ రవి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ ముదిరాజ్, మహేంద్ర ముదిరాజ్ టిడిపి నాయకులు చౌదరి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు...




శేరిలింగంపల్లి, జులై 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సాయిరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం,బిగ్ టీవీ సౌజన్యంలతో.. మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయి రామ్ నగర్ కమ్యూనిటీ హాలు ,జేపీ నగర్ నందు సిద్ధార్థ హాస్పిటల్స్,జెన్ హాస్పిటల్స్,పిక్సెల్ ఐ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉ చిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగాశేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,కంటెస్టెడ్ ఎమ్మెల్యే మువ్వ సత్యనారాయణ పాల్గొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్న మియాపూర్ కి చెందిన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ , ఇటీవల రెండు ప్రతిష్టాత్మక జాతీయ గౌరవాలను అందుకుని తెలంగాణకు, మియాపూర్కు గర్వకారణంగా నిలిచారు. సేవా ప్రస్థానంలో కీలక కార్యక్రమాలు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామితీ బాక్సులు పంపిణీ.. చలివేంద్రాలు మియాపూర్ డివిజన్లో వేసవిలో ఉచిత తాగునీరు, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ %-% పోషకాహార పరిరక్షణ మెగా మెడికల్ క్యాంపులు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథ ఆశ్రమాల్లో ఆహార పంపిణీ ఆరోగ్యకరమైన భోజనాలు, వికలాంగుల కోసం ప్రత్యేక అవసరాలు అవసరమైన సామగ్రి పంపిణీ, ఆహారంతో పాటు పుస్తకాలు %-% వికలాంగుల కోసం జీవనోపాధి, విద్యా మద్దతు,యువత కోసం క్రీడా ప్రోత్సాహం %-% అవార్డులు, క్రీడా కిట్లు పంపిణీ, వాలీబాల్, కేరమ్ బోర్డులు పంపిణీ %-% వినోదం కోసం ఆట పరికరాలు, ఉచిత మందుల పంపిణీ %-% అవసరమైన వారికి ఆరోగ్య సహాయం, బెడ్ షీట్ ల పంపిణీ %-% హైజీన్, సౌకర్యం కోసం, దృష్టి పరీక్షల శిబిరాలు %-% ఉ చిత కంటి పరీక్షలు, కన్సల్టేషన్,పేద విద్యార్థులకు ఫీజు సహాయం %-% విద్యను కొనసాగించేందుకు మద్దతు, కాలెండర్ విడుదల పంపిణీ %-% సంఘీకతకు మార్గదర్శకంగా మహిళా దినోత్సవ వేడుకలు %-% ప్రేరణాత్మక మహిళలకు గౌరవం, గ్రేస్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం %-% ప్రేమను ఆహార రూపంలో పంచడం,జి హెచ్ ఎం సి కార్మికులకు ఫుడ్ డ్రైవ్ %-% ఫ్రంట్లైన్ వర్కర్లకు కృతజ్ఞత,సమ్మర్ కూలింగ్ స్టేషన్లు %-% ప్రతీ వేసవిలో విశ్రాంతి కేంద్రాలు, అనుబంధ గ్రామాలలో ఉ చిత వైద్య శిబిరాలు %-% వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలుయలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అలాంటి వారి కోసం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని,నిర్వాహకులను,వైద్యులను అభినందించారు..అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథిగా విచ్చేసిన శేరిలింగంపల్లి నియోజాక వర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కి ,కంటెస్ట్ ఎమ్మెల్యే మువ్వ సత్యనారాయణ కి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా సాయిరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.సుమారుగా 500 లమంది వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎంబీ షా,రోజా,గోపరాజు శ్రీనివాస్,భాస్కర్ రెడ్డి ,నరేందర్ రెడ్డి,మరియు నాయకులు నల్ల సంజీవ్ రెడ్డి,వీరమల్ల వీరేందర్ గౌడ్,బాలింగ్ యాదగిరి గౌడ్,పద్మిని ప్రియదర్శిని,మన్నేపల్లి సాంబశివ రావు,మోహన్ ముదిరాజ్,ఆకుల లక్ష్మణ్ గారు,శేఖర్ రెడ్డి,మహేందర్ ముదిరాజ్,డిసిసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అభిషేక్ గౌడ్,మిరియాల ప్రీతం,రాంచందర్ గౌడ్,శిరీష సత్తూరి,లక్ష్మినారాయణ,శివనాగరాజు,గోపి,సుబ్బు,గౌతమ్,భాగ్యల క్ష్మి,శ్రీదేవి,జయ,సత్య రెడ్డి , బి.ఎస్.ఎన్ సాయి య ా ద ్ వ ్ , ం ్ వ ి క ్ ు వ ా ం ్ , లక్ష్మీనారాయణ,వాసు,శ్రీనివాస్,భరత్రాంచందర్,బాలకృష్ణ,భరత్, సుధీష్,శరత్,కృష్ణ,వంశీ,ప్రవీణ్,చారి,ఎంఆర్కేచౌదరి,జాహ్నవి,నాని ,సుధీష్,రమేష్,జగదీష్,వినోద్,వినయ్,శ్రీకాంత్,మధు,సాంబశివం ావు,సదానంద్,ప్రణీత్,శివ,చరణ్,కిరణ్,నాగసాయి,రాజేష్,రామ్,( పవీణ్,రాంబాబు,సత్యం,చిరంజీవి,సింహ,తులసి,అభిజిత్,శ్రీనివాస్ ,నవీన్,బాలమురళి,శేషు,రవీంద్ర,సత్య తదితరులు భారీ స్థాయి లో పాల్గొన్నారు.

# గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి కి ఘనంగా ఆరవ పూజ...





**- బారులు తీరిన భక్తులు...**
**- చిమ్మని చీకట్లో మెట్లు దిగి ఇబ్బందులు పడ్డ భక్తులు...**

గండిపేట్, జూలై 13 (నిజం చెపుతాం): బోనాల జాతరలో భాగంగా గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ తల్లి అమ్మవారి కి ఆరో పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారికి భారీ సంఖ్యలో భక్తులు బోనాలను సమర్పించారు. ఆదివారం కావడంతో భక్తులు సుమారు రెండు లక్షల మేరకు అమ్మవారిని దర్శించుకున్నట్లు దేవాదాయ శాఖ ఈవో వసంత తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. డప్పు వాయిద్యాలతో... పోతురాజుల విన్యాసంతో... శివశక్తుల పూనకంతో... యువత కేరింతతో... బోనాల జాతర ఆదివారం రాత్రి వరకు అంగరంగ వైభవంగా కొనసాగింది. శనివారం కోటలో విద్యుత్తును నిలిపేసిన పురావస్తు శాఖ అధికారులు...గోల్కొండ బోనాల జాతరలో భాగంగా ఆదివారం రోజు రద్దీగా ఉండడంతో శనివారం కూడా కోటలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అయితే గోల్కొండ కోటలో రాత్రి పురావస్తు శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ను నిలిపివేశారు. ఈ క్రమంలో కోటలో విద్యుత్ లేకపోవడంతో భక్తులు కోట పైనుంచి భక్తులు బిక్కు బిక్కు మంటూ మెట్లు ను చీకట్లు దిగారు. అయితే పురవస్తు శాఖ అధికారులను భక్తులు నిలదీయడంతో మళ్లీ విద్యుత్తును సరఫరా చేశారు. దీంతో సంబంధిత అధికారుల పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పురావస్తు శాఖ అధికారులను ప్రశ్నించగా కేవలం గురు, ఆదివారాల్లో మాత్రమే విద్యుత్తును రాత్రి పది గంటల వరకు సరఫరా చేస్తున్నట్లు పురవస్తు శాఖ అధికారులు తెలిపారు. మిగతా రోజుల్లో కోటకు వచ్చిన సందర్శకులు కిందికి దిగేంతవరకు రాత్రి 7 గంటల వరకు విద్యుత్ సరఫరా కొనసాగుతుందని పురావస్తు శాఖ అధికారి మల్లేష్ తెలిపారు. దేవాలయం లో రాత్రి విద్యుత్ సరఫరా లేదని దేవాదాయ శాఖ అధికారులను మీడియా ప్రశ్నించగా... తాము పురవస్తు శాఖకు అమ్మవారి పూజల కోసం విద్యుత్తును రాత్రి వరకు సరఫరా చేయాలని కోరినట్లు దేవాదాయ శాఖ ఈవో వసంత తో పాటు డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డి కూడా తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి నెలరోజుల పాటు బోనాల జాతర కొనసాగుతుందని అందుకు రాత్రి సమయంలో కూడా భక్తులు ఇబ్బంది పడకుండా, కోట నుంచి దిగేంతవరకు విద్యుత్ సరఫరా చేయాలని భక్తులు కోరారు.

# బిజెపి లో పలువురు మహిళల చేరిక...



శేరిలింగంపల్లి, జులై 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ స్థాపనే లక్ష్యంగా ఆదివారం రోజు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో భారతి నగర్ బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి చారి ఆధ్వర్యంలో 111 డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు అంజలి, అలివేలు, ఊర్మిళ, అనంతలక్ష్మి, సరస్వతి, నాగరాణి, అనసూయ, జహ్రాబి, విశాల్, నవీన్ లు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్ లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. అన్ని విధాలుగా పార్టీ కి అండగా ఉంటూ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తామని కృష్ణ మూర్తి చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేందర్ చారి, సునంద, శ్రీనివాస్ చారి, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించిన జిల్లా కో- ఆర్డినేటర్ నల్ల శ్యామ్....



జగిత్యాల, జూలై 13 (నిజం చెపుతా%శీ%) ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ పాత్రికేయులు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవరాజు మాట్లాడుతూ... డా.బాబాసాహెబ్ అంబెద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. డా బాబాసాహెబ్ అంబేద్కర్ భూమిని జాతి చేయాలి అని చెప్పారు, అందరికి ఓటు హక్కు ఇచ్చారు, మహిళా స్వతంత్ర ప్రదాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, కార్మిక హక్కుల ప్రధాత ఇలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుండా మనిషికి స్వేచ్ఛ జీవిగా బ్రతికేవారు కాదు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కారు, భారత దేశం లో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా.బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని రచించలేకపోయేవారనీ ప్రపంచ మేధావి అయినా డా.బాబాసాహెబ్ అంబెద్కర్ 18 డిగ్రీలు చదివి, ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం శాశ్యశాలమంగా ఉంది అని తెలియజేసారు.ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు మాట్లాడుతూ....డా. బాబాసాహెబ్ అంబెద్కర్ పీపుల్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి నేటికీ 80 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఆ సంస్థ ముఖ్య ఉదేశ్యం తెలియజేసారు. 1945న పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించాడు. 'పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ లక్ష్యం కేవలం విద్యను ఇవ్వడమే కాదు, మేధో, నైతిక, సామాజిక ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించే పద్ధతి. నేడు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ మహారాష్ట్రలోని ప్రీమియర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఒకటి, నాణ్యమైన విద్యను అందించే సేవను అందించడానికి కట్టుబడి ఉందనీ సమాజం పట్ల తన నిబద్ధతను కొనసాగించడానికి విద్య, శిక్షణ, పరిశోధనల ద్వారా గ్రామీణ ప్రజానీకానికి సామాజిక పరివర్తన మరియు అభ్యున్నతి కోసం సమాజం తన దృక్పథంతో పనిచేస్తోందనీ, అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేస్తుందనీ, తద్వారా వారు వారి కలలను వాస్తవంలోకి మార్చగలరనీ, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ టీమ్ స్పిరిట్తో, అంకితభావంతో, చిత్తశుద్ధితో, ఉత్సాహంతో మనల్ని, సమాజాన్ని మొత్తంగా నిర్మించుకోవడానికి అధిక అర్హత కలిగిన అధ్యాపకుల బృందం సహాయంతో పని చేస్తోందనీ, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అవసరమైన దానికంటే ఎక్కువ ఇవ్వడం, నిర్వచించిన నిబంధనలకు మించి రాణించడం, అన్ని అంచనాలకు మించి విజయం సాధించడంపై నమ్మకం ఉంచుతుందనీ, జీవితకాలంలో మేధో వికాసాన్ని కొనసాగించడానికి, మారుతున్న సమాజ అవసరాలకు దోహదపడేలా విద్య శిక్షణ సాధనలను విద్యార్థులు అందించారనీ, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ 12 విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలను నడుపుతోందనీ, వీటిలో 6 ముంబై విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయి, 5 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాత్వాడా విశ్వవిద్యాలయానికి మరియు ఒకటి పూణే విశ్వవిద్యాలయానికి విశ్వవిద్యాలయ విద్యను అందిస్తున్నాయనీ, 30,000 మంది విద్యార్థులు వీరిలో 15 వేలకు పైగా అండర్ ప్రివిజెడ్ తరగతులకు చెందినవారు. ఇవి కాకుండా, సొసైటీ అనేక ఉన్నత పాఠశాలలు, డిప్లొమా ఇన్స్టిట్యూట్స్ మరియు హాస్టళ్ళను నడుపుతుందనీ సాధారణంగా పేద ప్రజలకు విద్యను అందించడానికి, ముఖ్యంగా భారతీయ జనాభాలోని ఎస్సీ, ఎస్టీ, ఓబిసి బలహీనమైన వర్గాలకు సొసైటీ ఒక శక్తివంతమైన మర్రి చెట్టులా వ్యాపించిందనీ, అనేక రకాల విద్యాసంస్థలు దాని లో ఉన్నాయనీ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్ల శ్యామ్, ద్యావర సంజీవరాజు, మేనేని రవిందర్ రావు, రాగం రమేష్, రేగుంట శ్రీనివాస్, నక్క విజయ్, పిప్పరి శ్రీనివాస్, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణకుమార్, మాకు రాజలింగం, ఆనంతుల కాంతారావు, ఖాజా నాయిూమోద్దీన్, మాణిక్యం గంగాధర్, ప్రవీణ్, తక్కళ్ళ దేవయ్య, ఎడిటర్, పులి నర్సయ్య, బయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్, జవ్వాజి శంకరయ్య, మద్దెల ఆనందరాజు, పల్లె రవి,కమలాకర్, లక్ష్మీరాజాం సంకె మహేష్, దాసరి లచ్చన్న, బొల్లం ప్రభాకర్,తూమ్ వెంకటేష్, బొట్ల విజయ్ రతన్, తోట జగన్, నర్ర రాజేందర్.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన కమిటీ ప్రమాద స్వీకారోత్సవం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 13 (నిజం చెబుతాం)ఓల్డ్ రామంతాపూర్ జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.తన దృష్టికి వచ్చిన మాదిగ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.లైబ్రరీ ఏర్పాటు చేస్తా అని డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు బోసాని పవన్, సూరం శంకర్, ముత్యాల నరహింహా, అధ్యక్షుడు ఆనంద్, నర్సింహా, భరత్, అశోక్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జులై 13 (నిజం చెపుతాం) 33/11%ఎజ% ఉప్పల్ కల్స సబ్‌స్టేషన్ నుండి వెలువడే 11%ఖఎ% శ్రీ శ్రీ నగర్ ఫీడర్ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 13:30 వరకు నిర్వహణ పనులు చెట్ల కొమ్మలు నరికివేయబడినందున ,ఆదర్శ్ నగర్ గాంధీ నగర్ శ్రీ శ్రీ నగర్ స్వరూప్ నగర్ మల్లికార్జున్ నగర్ నాగ దేవత ఆలయం సమీపంలో భరత్ నగర్ ఏడు కొండలు దాని చుట్టుపక్కల ప్రాంతాల లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని 2. వీధి నం. 8 ఫీడర్, తేదీ 14.07.2025న విద్యుత్తు అంతరాయం. 15:00 గంటల నుండి 17:30 గంటల వరకు సర్వే కాలనీ, సర్వే ఆఫీస్, స్కై వాక్, 33/11%ఖఎ% ఎన్ జి ఆర్ ఐ సబ్‌స్టేషన్ నుండి వెలువడే జెన్ ప్యాక్ట్ ఎదురుగా ఉన్న ఫీడర్ ప్రాంతాల లో అసిస్టెంట్ ఇంజనీర్ పి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ఎం నిఖిల్ తెలిపారు,

# సిట్టింగులకు రహదారి...!

**- అనుమతులు లేవు... అడిగేవారు లేరు...!**
**- డాబాలు, హెూటలలో, మద్యం సిట్టింగ్ లపై మౌనమేల ?**
**- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**
**- అంతా మా ఇష్టం అనే రీతిలో అక్రమ దందా**



నాగారం జూలై 13. నిజం చెపుతాం నాగారం సర్కిల్ పరిధిలో జాతీయ రహదారి పొడవున గ్రామీణ ప్రాంతాలలో అక్రమ మద్యం సిట్టింగులు మూడు ఆఫ్ బాటిల్లు, ఆరు ఫుల్ బాటిల్ల చందంగా కొనసాగుతుంది. ఒక్కో గ్రామములో అక్రమ సిట్టింగులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి, రాత్రి, పగళ్ళు కొనసాగిస్తూ మందుబాబుల ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని భ్రష్టు పట్టిస్తున్నారు. అంటే బేరం ఏ స్థాయిలో నడుస్తుందో అధికారులు ఏ స్థాయిలో పర్యవేస్తున్నారో వీటిని చూస్తే అర్థమవుతుంది. అక్రమసిటింగుల్లో చికెన్, మటన్, చాపల ఫ్రై, తదితర ఫ్రై చేయిస్తూ అర్ధ రాత్రుల వరకు తాగుతూ ఇస్తానుసారంగా ప్రవర్తిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటు ప్రధాన రహదారులపై ఇటు గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ సిట్టింగులు, బెల్ట్ షాపులను కట్టడి చేయాల్సిన ఎంతైనా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో అధికారులు అక్రమ సిట్టింగ్లపై బెల్ట్ షాపులపై కొరడా రులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగారం సర్కిల్ ప్రజలు కోరుతున్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ...



హుజూర్నగర్ మండలం జులై 13 నిజం చెపూతాం న్యూస్ హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో %శ్రీ% ఈరోజు హుజూర్నగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కరవీరారెడ్డి మాజీ ఎంపీటీసీ ముడేం గోపిరెడ్డి వేపల సింగారం గ్రామంలో పదో వార్డు మాజీ మెంబర్ షేక్ బాబు ఈ మధ్యకాలంలో అనారోగ్యానికి గురై హాస్పిటల్ చూపించుకున్నందుకు సీఎం రిలీఫ్ పండు కింద అప్లై చేస్తే 36000 చెక్కుపంపిణీ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ పేదలకు సీఎం పండు వరం ల మారింది ఎవరైనా హాస్పటల్ చూపించుకుని బిల్లు తీసుకొని వచ్చి అప్లై చేసుకుంటే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అప్లై చేసుకున్న దాని నుండి కొంత అమౌంట్ఇవ్వటం జరుగుతుంది కావున ప్రజలు వినియోగించుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి చక్కర రాంబాబు మాలోత వెంకన్న ముబిన్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సభకు పోకుండాఅక్రమ అరెస్టులు





మెళ్లచెరువు మండలం జులై 13 నిజం చెపుతాం న్యూస్ మేళ్లచెరువు మండలం లో రేపు జరగబోయే తుంగతుర్తి సీఎం సభను అడ్డుకుంటామని సిపిఎం పార్టీ సభ్యులు సైదులు ప్రకటన చేయడంతో సిపిఎం ముఖ్యనాయకులను ముందస్తు అక్రమ అరెస్టు చేసినారు వాళ్లు పోలీస్ స్టేషన్ మాట్లాడుతూ ఈ విధంగా అక్రమ అరెస్టులు చేయటం తగదు అని అన్నారు మేము కాకపోతే మా కార్మిక సోదరులు ఎంతోమంది ఉన్నారు అంటూ మేము పోకపోవచ్చు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుండటం వలన సిపిఎం పార్టీ సభ్యులు అడ్డుకుంటామని చెప్పి ఒక రోజు ముందుగానే మేళచెరువు పోలీస్ స్టేషన్లో మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ అధ్యక్షులు వట్టపు సైదులు ప్రజాసంఘాల నాయకులు గుండు సైదులు బద్దుల సైదులు బావని ఆదినారాయణ మేడిపల్లి అశోక్ మరియు తదితరులు అక్రమ అరెస్ట్ లను ఖండించినారు

# గాదరి కిషోర్ కుమార్ ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

నాగారం జులై 13. నిజం చెపుతాం డా గాదరి కిషోర్ కుమార్ ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని నాగారం మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా గాదారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కాళేశ్వరం జలాలు విడుదల చేసి నియోజకవర్గంలో అడుగు పెట్టాలి అన్నారు. దీని పై స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డా గాదారి కిషోర్ కుమార్ పై పలు విమర్శలు చేశారు దీని పై స్పందించిన నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం లో ఈ నియోజకవర్గన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి కాళేశ్వరం జలాలను తెచ్చి తుంగతుర్తి ప్రాంతాన్ని సస్యాశ్యామలం చేసిన ఘనత డా గాదారి కిషోర్ కుమార్ గారిది అన్నారు.డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న చేసిన అన్యాయలు అక్రమాలు భూకబ్జాలు చేసిన ఘనత కాంగ్రెస్ నాయకులే అన్నారు.అలాంటి నాయకులు డా గాదారి




కిషోర్ కుమార్ గారి పై అవాకులు చేవాకులు పేలితే ఎట్టి పరిస్థితిలలో సహించబొమని ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు, యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్, నాయకులు చిప్పలపల్లి చిరంజీవి, తీగుళ్ల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన మల్లేష్, ఎల్క సైదులు, తీగుళ్ల యాదగిరి, నాగార్జున్,చిరంజీవి,బుర్రి సురేష్ రెడ్డి, %ాఖఅయ% బాను, దేవరకొండ మురళి, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ గావ్ ఛలో ఘర్ ఛలో ప్రోగ్రాం...

నేరేడుచర్ల, జులై 13(నిజం చెపుతాం న్యూస్): బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపాలిటీ లోని 11 వ వార్డ్ లో అన్ని వీదులు పరిశీలించటం జరిగినది.సరస్వతి శిశు మందిర్ దగ్గరలోని చర్చి రోడ్డు లో కనీసం డ్రైనేజి కూడా లేకపోవడం వలన ఇండ్లలోని వృధా నీరు కాలి స్థలాల్లోకి నిల్వ ఏర్పడి మురికి కూపంగా మారాయి దీనితో పందులు చేరి మరింత మురికి కూపంగా మారాయి అక్కడ దోమలు పెరిగి ప్రజలు జ్వరాలు ఇతర జబ్బులతో ఇబ్బంది పడుతున్నారు.మున్సిపాలిటీ చెత్త బండ్లు లోపలికి రావడంలేదని,డ్రైనేజీలు సరిగా తీయడం లేదని వాపోయారు.మున్సిపాలిటీ వారు వేంటనే స్పందించి డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని,వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదే విదంగా ఇంత పెద్ద మున్సిపాలిటీ లో లైబ్రరీ కి సరైన బిల్డింగ్ లేకపోవడం తో పాఠకులు ఇబ్బందిపడుతున్నారని,పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారికి సరైన




వసతులు లేవు అని వెంటనే నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,ఉపాధ్యక్షులు జూలూరి అశోక్,గంధం శావయ్య,,సోషల్ మీడియా ఇంచార్జి పుల్లెంల సైదులు పాల్గొన్నారు.

# వాసవి,వనిత క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి నేరేడుచర్ల లో పర్యటన...






నేరేడుచర్ల, జులై 13(నిజం చెపుతాం న్యూస్): వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల పట్టణంలో ఆదివారం క్లబ్ గవర్నర్ అధికారి పర్యటన చేయటం జరిగింది. మిల్లర్స్ అసోసియేషన్ నందు రాచకొండ విజయలక్ష్మి అధికారి పర్యటన కార్యక్రమాన్ని నిర్వహించారు పూల వర్షంతో స్వాగతం పలుకుతూ వాసవి మాత పూజా కార్యక్రమాలు అనంతరం అధ్యక్షురాలు గరిణె జ్యోతి మాట్లాడుతూ అరు నెలల కాలంలో క్లబ్ ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతుందని చెప్పడం జరిగింది గవర్నర్ అఫీషియల్ విజిట్ సందర్భంగా విద్య సంకల్ప రాచకొండ విజయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లబ్ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయని ఇదేవిధంగా క్లబ్ కార్యక్రమాలు ముందంజలో ఉంటూ ఈ సంవత్సరం బెస్ట్ అవార్డు కూడా తీసుకోవాలని సమాజంలో మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుండాలని చెప్పటం జరిగింది. అనంతరం సేవ కార్యక్రమాలు కూడా చేశారు నిరుపేద మహిళలకు 25 కేజీల రైస్ బ్యాగ్ పచారి సామాన్లు కిట్టు అందజేశారు, ఇద్దరి మహిళలకు వృద్ధాప్య పెన్షన్లు అందజేశారు, ఇద్దరూ పేపర్ బాయ్స్ కి చిరు సత్కారం చేయడం జరిగింది ముగ్గురు మున్సిపల్ ఉద్యోగులకు చిరు సత్కారం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది మరి ఎన్నో సేవా కార్యక్రమాలతో విజయవంతం చేశారు. గవర్నర్ అఫీషియల్ విజిట్ ఘనంగా నిర్వహించిన వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలికి చిరు సత్కారము మెమొంటోను ఈ సందర్భంగా గవర్నర్ అందజేయడం జరిగింది. వాసవి క్లబ్ సెక్రటరీ గరిన వాసు కి చిరు సత్కారము మెమొంటోను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ సెక్రటరీ గరినవాసు, వనిత ట్రెజరర్ ఊర్మిళ,పి ఆర్ ఓ అరుణ కుమారి, ఆర్ సి వెచ్చా సతీష్, జెడ్ సి గెల్లిలక్ష్మీనరసింహారావు, డిస్టిక్ ఇంచార్జ్ కందిబండ శ్రీను, డిస్టిక్ ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాస్, డిస్టిక్ ఇంచార్జ్ కొత్త లక్ష్మణ్, డిస్టిక్ మహిళ ఇంచార్జ్ వీరవెల్లి శ్రీలత, గోళ్ళ సుధాకర్ సార్, మహేష్, వాసవి క్లబ్ సభ్యులు వాసవి వనితా క్లబ్ సభ్యులు పూర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో బాలరాజు కుటుంబానికి ఆర్థిక సాయం...

హుజూర్ నగర్ జులై 13 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ తిలక్నగర్ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల చనిపోయిన బ్యాండ్ కళాకారుడు కొమ్ము బాలరాజు కుటుంబానికి పెద్ద దిన కార్యక్రమం కొరకు 25 కేజీల బియ్యాన్ని అంబేద్కర్ కమిటీ మరియు అధ్యక్షుడు కోల్లపూడి యోహాన్ ఆధ్వర్యంలో సహాయం అందించడం జరిగిందిహుజూర్నగర్ పట్టణం తిలక్నగర్లో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన బ్యాండ్ కళాకారుడు కొమ్ము బాలరాజు కుటుంబానికి పెద్ద దిన కార్యక్రమానికి 25 కేజీల బియ్యాన్ని అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ మాట్లాడుతూ బ్యాండ్ కళాకారుడు బాలరాజు పేద కుటుంబం కాబట్టి వారి కుటుంబానికి అన్ని రకాలుగా ఆదుకుంటామని అదేవిధంగా అంబేద్కర్ కమిటీ ఏర్పడి (5 ) సంవత్సరాల నాటినుండి అందరికీ ఆదర్శంగా మన తిలక్ నగర్ అంబేద్కర్ కమిటీ ఉండాలని తిలక్నగర్ 14 వ వార్డు 15వ వార్డు పరిధిలో ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి అంబేద్కర్ కమిటీ తరఫున 25 కేజీల బియ్యం మరియు ఇతర సహాయాలు అందిస్తున్నామని అదేవిధంగా ఆ మహనీయుడి పేరుమీద



పేదవారికి ఇలా సహాయం చేయడం మా అదృష్టం అని అంబేద్కర్ ఆశయాలను మాటల్లో కాదు చేతల్లో కూడా చేసి చూపించాలని ముందు ముందు ఇంకా గొప్ప కార్యాలు చేపడతామని యోహాన్ మాట్లాడారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు, లికోలపూడి దయాకర్, పెద్ద మాలలు మామిడి ఇమ్మానుయేలు కుడుతొట్టి ఇర్మియ, కోలపూడి ఏసురత్నం, కోలపుడి కళ్యాణ్, దగ్గుపాటి బాబురావు మామిడి వసంత్ కుమార్, మామిడి బెంజిమెన్ వెంకటేశ్వర్లు కోలపూడి డేవిడ్ కమల పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హుజూర్ నగర్,జూలై13,(నిజం చెపుతాం) మండల పరిధిలోని వేపల సింగారం గ్రామపంచాయతీ మాజీ పదవ వార్డు నెంబర్ షేక్ బాబు కి సీఎంఆర్ఎఫ్ నిధులు కింద హుజూర్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి గ్రామ మాజి ఎంపీటీసీ ముడెం గోపి రెడ్డి మాజీ ఉపసర్పంచ్ బూసిపల్లి మల్లారెడ్డి గారు పిఎసిఎస్ డైరెక్టర్ చక్కర వీర మోహన్ రెడ్డి రామాలయ మాజీ చైర్మన్ చక్కర రాంబాబు రెడ్డి మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ మాలోతు వెంకన్న షేక్ ముబీన్ 36వేల రూపాయల చెక్కుని అందజేయడం జరిగినది



# నేడు తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

నాగారం జూలై 13. నిజం చెపుతాం తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ లో సోమవారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ పరిపాలనలో



నియోజక వర్గం సస్యశ్యామలంగా ఉందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందచేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని అన్నారు.మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు

# ఈనెల 15వ తేదీన బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నాలు జయప్రదం చేయండి

**- బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

హుజూర్ నగర్,జూలై13,(నిజం చెపుతాం)ఈనెల 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి శ్రేణులకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ ముఖ్య నేతలతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నదిఅని ఇందుకు నిరసనగా ఈ ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులు



షెడ్యూల్ నైన్ లో చేర్చాలని అందుకు రాష్ట్రంలోని బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి తేవాలని లేదా నైతిక బాధ్యత వహించి తమ తమ పదవులకు రాజీనామాలు చేసి మౌనంగా ఉండాలని ఆయన సూచించారు. బీసీలకు భద్ర శత్రువు బిజెపి అని గత 11 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా జనగణన చేయకుండా కులగణన చేయకుండా ఏకాభిప్రాయం పేరుతో బీసీలను మోసం చేస్తున్నదని, స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా నేటికీ పాలకులు బీసీలను దగా చేస్తూనే వస్తున్నారని ఇంకా ఎంతకాలం ఇలా మాయ మాటలతో మోసపూరిత ప్రకటనలతో కాలం వెళ్లబుచ్చుకుంటారని ఆయన ప్రశ్నించారు. 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల హర్ష%శీ%వ్యక్తం చేస్తున్నామని గతంలో కాకుండా కచ్చితంగా ఆమలయ్యే విధంగా తగు కార్యాచరణ రూపొందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లొడంగి శ్రవణ్ కుమార్ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయుడు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీటి నరసయ్య పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులలో శంకుస్థాపన చేసిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు, జులై 13 ( నిజం చెపుతాం న్యూస్ ) పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుద్దేపల్లి గ్రామంలో ఆదివారం గృహ నిర్మాణ, రెవెన్యూ మరియు సమాచార శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రెండు కోట్ల 50 లక్షల రూపాయల బడ్జెట్ తో సుర్దేపల్లి చెరువు కట్ట మీదుగా బోదులబండ వరకు ఆర్ అండ్ బి బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నియోజకవర్గ అభివృద్ధికి కొన్నివేల కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నవి, వాటికోసం కూడా కొంత బడ్జెట్ ఏర్పాటు చేసి మిగతా పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని, ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మొదటి విడతగా ఇచ్చామని, ఇంకా అవసరమైతే అర్హులైన లబ్ధిదారులకి ఎన్ని ఇండ్లయినా ఇవ్వటానికి వెనకాడబోమని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, మండల స్థాయి వివిధ హోదాలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు సుర్దేపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ



సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏ ఇ, డి ఇ, ప్రభుత్వ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు, జులై 13 ( నిజం చెపుతాం న్యూస్ ) పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోనాయి గూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఆదివారం గృహ నిర్మాణ, రెవెన్యూ మరియు సమాచార శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా 20 లక్షల రూపాయల బడ్జెట్ తో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నియోజకవర్గ అభివృద్ధికి కొన్నివేల కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నవి, వాటికోసం కూడా కొంత బడ్జెట్ ఏర్పాటు చేసి మిగతా పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని, ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతగా ఇచ్చామని, ఇంకా అవసరమైతే అర్హులైన లబ్ధిదారులకి ఎన్ని ఇండ్లయినా ఇవ్వటానికి వెనకాడబోమని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, మండల స్థాయి వివిధ హోదాలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు కోనాయిగూడెం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,




అభిమానులు, ప్రజలు, మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, రావెళ్ళ కృష్ణారావు , జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏ ఇ, డి ఇ, ప్రభుత్వ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.